# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 16, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




## గతంలో డిగ్రీ కాలేజీ కోసం కొట్లాడుకునే పరిస్థితి

ప్రస్తుతం ఒక మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజీలు

మెడికల్ కాలేజీలో 100 మందికి పైగా డాక్టర్ల సేవలు

నాకు జన్మనిచ్చింది తల్లి అయితే...రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్ల

మా అమ్మ నన్ను డాక్టర్ చేయాలనుకుంది ...

నాన్న ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలనుకున్నారు

రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీ ప్రారంభ సభ



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** గతంలో ఒక డిగ్రీ కాలేజీ కోసం కొట్లాడుకునే పరిస్థితి నుంచి..ఈనాడు ఒక మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, అగ్రికల్చర్ లాంటి పెద్దపెద్ద కాలేజీలు వచ్చాయని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. సిరిసిల్ల పట్టణ పెద్దూరు బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను సిఎం కెసిఆర్ వర్చువల్ విదానంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ 1993లో తాను కూడ బైపిసి స్టూడెంట్‌నని మా అమ్మ నన్ను డాక్టర్‌ను చేయాలనుకుందని.. నాన్న మాత్రం ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలనుకున్నప్పటికి ఎమ్మెల్యేగా అయ్యాయని తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి

మట్టి వినాయకులపై భక్తుల దృష్టి

2 లో..

జిల్లా కేంద్రంలో 40 అడుగుల భారీ మట్టి వినాయకుడు

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

గ్రామాలకు తరలుతున్న వినాయక ప్రతిమలు

భారీగా వినాయక మండపాలు ఏర్పాటు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈ సంవత్సరం గణపతి పండుగను పురస్కరించుకొని భక్తులు పిఓపి వినాయక విగ్రహాల కంటే మట్టి వినాయక విగ్రహాలపై దృష్టి పెట్టి మట్టి వినాయక విగ్రహాలను నెలకొల్పడానికి ముందుకు వస్తున్నారు. వినాయక చవితి ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే వినాయక మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి. మండపాలు ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు, యువత నిమగ్నమయ్యారు. ప్రతిష్టకు దూర ప్రాంత వాసులు గణనాథులను తరలిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలు, రంగులతో తయారుచేసిన ప్రతిమల కంటే మట్టి వినాయకులే శ్రేష్టమని వేద పండితులు, పర్యావరణ వేత్తలు, ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలకు ప్రజలు సిద్ధం అయ్యారు.

## ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కలిగి ఉండాలి

2 లో..

2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ఓటు హక్కుపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



## ఉత్తమ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అభినందనలు

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు.

# గతంలో డిగ్రీ కాలేజీ కోసం కొట్లాడుకునే పరిస్థితి

మొదటి పేజి తురువాయి..

ఎంసెట్‌లో తనకు 1600 ర్యాంక్ వచ్చినా డాక్టర్ సీటు రాలేదన్నారు. జిల్లాలో వైద్య, విద్య పటిష్టతతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశమన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమ కేజీ టూ పిజీ క్యాంపస్ మన జిల్లాలోని గంభీరావుపేటలో ఏర్పాటు చేసుకున్నామని మంత్రి తెలిపారు. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో 100 మందికి పైగా డాక్టర్లు వైద్య సేవలను అందిస్తారని ఇకపై కరీంనగర్, హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదన్నారు. తనకు జన్మనిచ్చింది మా తల్లి అయితే...రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్ల అని మంత్రి కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో నన్ను వేములవాడలో లక్ష్మినరసింహరావును మెజారిటీతో గెలింపించాలని మంత్రి కెటిఆర్ ప్రజలను కోరారు. తెలంగాణలో జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటుతో ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలో ఒక కొత్త చరిత్ర సృష్టించారని దేశంలోని 28 రాష్ట్రాల్లో 57 శాతం డాక్టర్లను ఉత్పత్తి చేస్తుండగా తెలంగాణలో సంవత్సరంలో 43 శాతం డాక్టర్లను ఉత్పత్తి చేస్తోందన్నారు. దాన్యం ఉత్పత్తిలోను...డాక్టర్ల ఉత్పత్తిలోను కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందన్నారు. లక్ష జనాభాకు 22 మంది డాక్టర్లతో కూడ నంబర్‌వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటుతో పాటు అన్ని జిల్లాల్లో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశమన్నారు. రాష్ట్రం రాకముందు ఉమ్మడి 10 జిల్లాలో ఐదు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. 65 ఏండ్లు పరిపాలించిన మహానాయకులు మాకే అవకాశం ఇవ్వండి అంటున్నారని కెటిఆర్ విమర్శించారు. తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలలో 21 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామని వచ్చే ఏడాది 8 కళాశాలలు పూర్తి చేస్తామని తెలిపారు. కేంద్రంలో ప్రధానమంత్రి మోడి తెలంగాణపై పగబట్టాడని తెలంగాణకు మెడికల్, నర్సింగ్ కళాశాలు, నవోదయ పాఠశాలలు ఇవ్వలేదని, దండం పెట్టి, దరఖాస్తులు చేసిన ఇవ్వలేదన్నారు. మోడి ఇచ్చిన ఇవ్వకున్న ఇక్కడ ఉన్న బండి, గుండు సహకరించకపోయిన తెలంగాణ సొంత నిధులతో కెసిఆర్ దేశానికే దారి చూపించే స్థాయికి చేరుకుందని కెటిఆర్ తెలిపారు. కెసిఆర్‌ను ఆగం చేయడానికి కొంత మంది ప్రయత్నం చేస్తున్నారని చావునోట్లో తలపెట్టి వచ్చి తెలంగాణ తెచ్చిన నాయకుని చేతిలో తెలంగాణను పెడుదామా...డిల్లీకి గులాంలా ఉండే ఆ సన్నాసుల చేతిలో పెడుదామా...ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒక మెడికల్ కళాశాల కావాలన్న..పార్టీ టికెట్లు కావాలన్నా..డిల్లీని అడిగే నాయకుల చేతిలో పెడుదామా అని ప్రశ్నించారు. గల్లీలో ఉన్నవారే మా బాస్‌లని 65 ఏండ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను స్వరాష్ట్రం సాదించిన తరువాత చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వేములవాడ అభ్యర్థి చల్మెల లక్ష్మినరసింహరావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

### కమిట్‌మెంట్‌కు నిదర్శనం...

వైద్య, విద్య పటిష్టతతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంకు సిరిసిల్ల మెడికల్ కాలేజీ నుంచి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పాటైన వెంటనే ప్రభుత్వం, ప్రైవేట్ కళాశాలల్లో ఏటా 10 వేల మంది విద్యార్థులు వైద్య విద్య పూర్తి చేసుకుని డాక్టర్‌లుగా బయటకు వస్తున్నారని తెలిపారు. దేశంలో 33 శాతం మంది విద్యార్థులు ఒక్క తెలంగాణ రాష్టం నుంచే వస్తున్నట్లు తెలిపారు. 1993లో నేను బయాలజీ స్టూడెంట్‌గా ఉన్నపుడు ఎంసెట్‌లో 1600 ర్యాంక్ వచ్చిందని అయినప్పటికీ మెడిసిన్‌లో సీట్ రాలేదన్నారు. మా అమ్మకు డాక్టర్ కావాలని... నాన్నకు ఐఏఎస్ కావాలని ఉండేదని ఆ రెండు కాకుండ ప్రజాప్రతినిధిని అయ్యాయని తెలిపారు. ప్రసుత్తం తెలంగాణలో 10 వేల ర్యాంక్ వచ్చినా సీటు వస్తుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో 2009లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడానికి పంచాయితీ ఉండేదని సిరిసిల్లలో పెట్టాలని, వేములవాడలో ఏర్పాటు చేయాలని డిమాండ్ వచ్చినపుడు రెండింటి మద్యలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చినాక మెడికల్ కళాశాల, నర్సింగ్ కాలేజీ, జెఎన్‌టియూ ఇంజనీరింగ్, వ్యవసాయ కళాశాలతో పాటు ఆక్వా హబ్‌ను కూడ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీలో చేరిన విద్యార్థులు 6 నెలలు ఏమైనా చిన్న ఇబ్బందులు ఉన్న సహరించాలని కోరారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. వైద్యులు ప్రజల ప్రాణాలు కాపాడే రక్షకులని వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే ప్రజలు దేవేళ్ళతో పాటు వైద్యులకు కూడ మొక్కుతారని తెలిపారు. అంతటి పవిత్రమైన వృత్తి వైద్యులదని ఈ వృత్తిలో రాణిస్తూ తెలంగాణకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, రాష్ట్ర పవర్ లూం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, రైతుబందు సమితి అద్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్‌లు ఖీమ్యానాయక్, గౌతం రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కలిగి ఉండాలి

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం జిల్లా సమీకృత అధికారుల సముదాయాల సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మీడియా ప్రతినిధులకు ఓటరు నమోదు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించామని తెలిపారు. భారత ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్నివర్గాల ప్రజల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిర్ణీత సమయానికి మన దేశంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం అర్హత గల వారిని ఓటరుగా నమోదు చేయించడం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నామని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1వ తేది నాటికి 18 ఏళ్లు వయస్సు నిండిన వారు ఓటరుగా నమోదు మార్పులు చేర్పులకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువత పేర్లను ఇంకను సుమారు 15 వేల మంది ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచనప్రాయంగా తెలుపుతూ మీడియా ద్వారా అట్టి యువతకు తెలిసేలా ప్రచారం నిర్వహించుకోవాలని అన్నారు. కళాశాల స్థాయి నుండి ఎన్నికల నిర్వహణకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కుల మతాలు వివిధ వర్గాల ప్రజలతో భారతదేశం ముందే ఉందని, ఆనాటి కాలంలో వివిధ ప్రాంతాల్లో సంస్థానాలు ఉండేవని, నిరక్షరాస్యులు, పేద వర్గాల వారు బానిసలు నివసిస్తుండేవారని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా భారత రాజ్యాంగం రచించుకోను ఆ దిశగా పయనిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. అర్హత గల ప్రతి యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని నిర్భయంగా స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మీడియా మిత్రులతో స్వీప్ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని, భారత దేశం ప్రజాస్వామ్య దేశంగా నిలవడం జరిగిందని, ఆనాటి యూరోపిన్ దేశాలలో జరిగిన కార్యక్రమాలపై వివరంగా తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకై నమోదు చేసుకోవాలని, మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. అంతకుముందు ఎస్సీ కార్పొరేషన్ ఈడి స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటరు నమోదుకు జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, నమోదు చేసిన ఓటర్ల వివరాలు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్‌కుమార్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పలు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతి

మొదటి పేజి తురువాయి..

ప్రతిమల కొనుగోళ్లు ఇప్పటికే మొదలుపెట్టారు. భారీ వినాయకులను ట్రాక్టర్లు, ట్రాలీల్లో నాలుగు రోజుల నుండి తరలిస్తున్నారు. పిల్లలు, పెద్దలు ఇష్టంగా జరుపుకునే పండుగల్లో వినాయక చవితి మొదటిది. ఇప్పటికే వినాయకులను ప్రతిష్టించేందుకు మండపాలు, పందిళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మండపాల్లో ప్రతిష్టించే వినాయక విగ్రహాల విషయంలో పర్యావరణవేత్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మట్టి విగ్రహాలను పెట్టాలని సూచిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో తయారుచేసి వినాయక విగ్రహాలు వద్దు పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలు ముద్దు అంటూ అధికారులు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ప్రచారం చేస్తున్నాయి. వినాయక చవితి పండుగ మొదలు 9 రోజుల పాటు వినాయకులను పూజిస్తున్నాం. అయితే ఈ సంబరాల వెనుక పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని సైతం మనం గుర్తెరగాల్సి ఉంది. రంగుల వినాయకులను తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారీస్, ఇనుము, సింథటిక్ రంగులతో పాదరసం, క్రోమియం, సీసం, లెడ్ ఆర్సానిక్ తదితర విషపూరిత రసాయనాలను వాడుతున్నారు. వీటితో జీవరాశులకు ప్రమాదం ఏర్పడుతుంది.

**ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ప్రమాదం..:** వినాయకులను తయారుచేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిలో కరగదు. మట్టిలో కలవదు. నిప్పుకూ దహనం కాదు. దీనిలో ముడిపదార్థం జిప్సం చెరువుల్లో ఇతర నీటి వనరుల్లో ఈ విగ్రహాలను వేస్తాం. వాటి తయారీలో వాడే హానికారిక రసాయనాలతో డయేరియా, చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉంది. తగరంతో చర్మ వ్యాధులు వస్తాయి. చర్మం రంగు మారుతుంది. స్కిన్ క్యాన్సర్‌కు ఆస్కారం ఉంది. ఆర్సానిక్ వల్ల తల వెంట్రుకలు ఊడతాయి. సీసం వల్ల కడుపు నొప్పి వస్తుంది. శరీర పటుత్వం తగ్గుతుంది. ప్లాస్టర్ ఆప్ పారిస్ రంగులతో తయారుచేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసిన నీటిని వినియోగిస్తే వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంది. జలచరాలు, పశువులకూ ఆ నీటితో ముప్పే, అందుకే రసాయనాలతో చేసిన విగ్రహాలను తగ్గించాలంటున్నారు. రసాయనాల నీటిని పొలాలకు మళ్లిస్తే భూసారం తగ్గి భూమి సహజ స్వరూపాన్ని కోల్పోతుంది. ప్లాస్టర్ ఆప్ పారిస్ ప్రతిమలతో అన్ని ఇబ్బందులే.

**అన్నింటికీ మేలు...** చవితి దగ్గరపడుతుండటంతో విగ్రహాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. మట్టి ప్రతిమలతో ఎలాంటి హానీ ఉండదు. ఇందులో సందేహానికి ఆస్కారం లేదు. ఖర్చు తక్కువే అవుతుంది. నీటిలో నిమజ్జనం తరువాత ప్రతిమలు కరిగిపోతాయి. రసాయనాలతో చేసిన ప్రతిమలతో పోలిస్తే మట్టి ప్రతిమలను బంక మట్టితో చేస్తారు. ఎలాంటి రంగులు పూయరు. దీంతో నీటి కాలుష్యం ఉండదు. కర్రలు, వరిగడ్డి, మట్టి ఇవన్నీ నీటిలో కరుగుతాయి. మళ్లీ ఎరువుగా తయారవుతాయి. పట్టణాలు, పల్లెలు ఇలా అన్ని చోట్లా మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి వినాయకులే అన్ని విధాలా శ్రేష్టమని పర్యావరణ వేత్తలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి. వినాయకులను కరీంనగర్, కోరుట్ల, నిజామాబాద్, మహారాష్ట్ర పర్బనీ నుండి జిల్లా కేంద్రంకు తరలిస్తున్నారు. చిన్న ప్రతిమలతో పాటు 2 ఫీట్ల ఎత్తు నుంచి 15 ఫీట్ల ఎత్తు ఉన్న విగ్రహాలను దరూర్ క్యాంపులో తయారు చేస్తున్నారు. చిన్న విగ్రహాలను రూ. 2000, పెద్దవి రూ. 25000 నుంచి రూ. 40,000 వరకు అమ్ముతున్నారు.

**60 ఏళ్లుగా మట్టి విగ్రహం ఏర్పాటు..** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో గత 60 ఏండ్లుగా మట్టి వినాయక ప్రతిమను నెలకొల్పుతున్నారు. ప్రతి యేడు వివిధ రూపంలో వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి గణేష్ ఉత్సవాలను ఘనంగా ఉత్సవ కార్యక్రమాలు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని మార్కండేయ దేవాలయం అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో 40 అడుగులు మట్టి వినాయకుడిని శిల్పకళా కారులు 45 రోజులుగా కలకత్తా నుండి వచ్చి విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. సుమారు 10 మంది కళాకారుల ఆధ్వర్యంలో విగ్రహం రూపు దిద్దుకుంటుంది. మట్టి వినాయకుని పెట్టుకోవాలని ఎక్కువ శాతం అవగాహన కల్పించడంతో జిల్లాలో ఎక్కువ మంట పాలలో ఈ సంవత్సరం మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు.

**ఆరోగ్యకర సమాజాన్ని అందిద్దాం... మట్టి విగ్రహ శిల్ప: వనమాల రమేష్**



పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉంది. మన పనుల వల్ల ఎదుట వారికి, భవిష్యత్తు తరాలకు కష్టం రాకూడదు. పండుగల పరమార్థము ఇదే. మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. మంచి పనులకు కొన్ని ఇబ్బందులు తప్పవు. ఆచరిస్తే కష్టం కాదు. మట్టి వినాయకులనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందాం.

# ఉత్తమ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అభినందనలు

మొదటి పేజి తురువాయి..

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన గ్రామా లసర్పంచ్‌లను సన్మానించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 కింద జిల్లాలోని మంథని మండలంలోని నాగారం, ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్, సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాలు రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా అవార్డులను స్వీకరించారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక కావడం వెనుక జరిగిన కృషి, ప్రజల భాగస్వామ్యం, జరిగిన మార్పు వివరాలను కలెక్టర్ సర్పంచ్‌లను అడిగి తెలుసుకొని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిచంద్రమౌళి, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు, నాగారం సర్పంచ్ బూడిద మల్లేష్, గర్రెపల్లి సర్పంచ్ వీరగోని సుజాత, సుల్తాన్పూర్ సర్పంచ్ వెంకటేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శులు వినోద్, కృష్ణ, ప్రశాంత్, సంబంధిత అధికారులున్నారు.

# పుట్ట మధుతోనే మంథనిలో అభివృద్ధి

**-కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన ఎల్లే రాంమూర్తి**

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లే రాంమూర్తి శుక్రవారం కాంగ్రెస్ ను వీడి కారెక్కారు. జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో కరీంనగర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరినట్లు రాంమూర్తి తెలిపారు. మంథని అభివృద్ధి పుట్ట మధుతోనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తనవంతు సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ లో కొనసాగుతున్న కార్యకర్తలు 40 ఏళ్ళుగా ఒకే కుటుంబానికి అండగా నిలిస్తే ఇప్పటివరకు జరిగిందేమిటి, ఇకముందు జరిగేది ఏమిటో ఆలోచన చేసి మార్పువైపు పయనించాలని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పూదరి సత్యనారాయణ, బీఆర్ఎస్ రామగిరి మండల అద్యక్షుడు శంకేశి రవిందర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

**-సంక్షేమ శాఖ మంత్రి కూతురు నందిని**

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని వెల్మ సంక్షమ పంక్షన్ హాలులో శుక్రవారం యువజన విభాగం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని మాట్లాడుతూ ప్రభుత్వ ఆమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపుకై యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా చేసిన సేవలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మంత్రి ఆయిన ఏప్పుడు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తాడన్నారు. ప్రతి యువకుడు సైనికునిగా పార్టీ కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు సోల్లేటి సంతోష్, ప్రధాన కార్యదర్శి నాగుల రాజశేఖర్, ఉపాధ్యక్షులు మనోహర్, శ్రీనివాస్, తొట్ల కుమార్, అరుణ్, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నాయకులు తోట మహేంధర్, షేక్ షకీల్, శేఖర్, విజయ్ యాదవ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## బీసీబంధు కోసం రోడ్డెక్కిన వడ్డెర, మేదరి కులస్తులు

కుభీర్, ప్రభాతవార్త :



కుభీర్ మండల కేంద్రంలోని వడ్డెర రాజులు, మేదరి కులస్తులు తమ బీసీబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారకు. గ్రామపంచాయతీ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వివేకానంద చౌరస్తా వద్ద భైంసా-కుభీర్ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోచేశారు. ఈ సందర్భంగా వడ్డెర, మేదరి కులస్తులు మహిళలు మాట్లాడుతూ తమ కులాలపై ఎమ్మెల్యే, స్థానిక నాయకులు చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ఒక్కరికి కూడా బీసీ బంధు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధునిక పరికరాలు వచ్చి మా కులవృత్తిని దెబ్బతీశాయని మాకు పనిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా చేయడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు కిలోమీటరు మేర నిలిచిపోయాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు నచ్చచెప్పడంతో శాంతించారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి






మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

విజయభేరి సభను విజయవంతం చేయాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17న హైదరాబాద్‌లోని తుక్కగూడలో సోనియగాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు. పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్, నాయకులు రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, ఎఆర్ అక్బర్, ఎండి రాజీ, భరత్, రాజశేఖర్‌రెడ్డి, గణేష్, రాజేంధర్, కోరె రాజు, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలి

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

ఈనెల 17న హైదరాబాద్‌లో జరిగే సోనియాగాంధీ సభకు కోరుట్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జువ్వాడి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ తెలంగాణాలో అధికారంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలందరికి తెలియజేసే సభ విజయభేరి సభ అని అన్నారు. తుక్కగూడలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరిగే విజయభేరి సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఇంజనీర్స్‌డే సందర్భంగా గౌతమ్ ఇంజనీర్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం నాయకులు అంజిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మల్లయ్య, దూదిగామ గంగాధర్, కోటగిరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చందనం శ్రీనివాస్ అనుమానాస్పద మృతి

**- ఎల్లమ్మ గుడి సమీపంలో మృతదేహం**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ గుడి శివారులో చందనం శ్రీనివాస్ అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందారు. ఎల్లమ్మ గుడి సమీపంలో శుక్రవారం మృతదేహం లభ్యమైంది. మృతుడు చింతల్ తానాకు చెందిన చందనం శ్రీనివాస్‌గా పోలీసులు గుర్తించారు. మృతదేహంపై గాయాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై ఎవరూ హత్య చేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని సిఐ కరుణాకర్ పేర్కొన్నారు.

## నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్ కేసు నమోదు

**- నిందితుడిని చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు**

వేములవాడ, ప్రభాతవార్త.



వరుస నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేశామని డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. వేములవాడ పోలీస్ స్టేషన్ శుక్రవారం అరెస్ట్ చూపిస్తూ డీఎస్పీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలం శభాష్‌పల్లి గ్రామానికి చెందిన తిరుపతి యాదవ్ మర్డర్ కేసుల్లో, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిందితుడని పేర్కొన్నారు. నిందితుడు గత కొద్ది సంవత్సరాలుగా ప్రజల్లో భయాందోళన సృష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడని చెప్పారు. భవిష్యత్‌లో నేరాలు చేయకుండా ప్రజల్లో భయభ్రాంతులను సృష్టించకుండా ఉండేందుకు సెప్టెంబర్ 14వ తేదీన జిల్లా కలెక్టర్ పిడియాక్ట్ కేసు నమోదు చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం నిందితున్ని అదుపులోకి తీసుకొని పిడి యాక్ట్ కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించామని అన్నారు. నేరాలకు పాల్పడుతున్న వ్యక్తిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి జైలుకు తరలించిన డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ద్విచక్రవాహనాల సీజ్

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రత్యేక వాహనాల తనిఖీ నిర్వహించి, వాహనాలు సీజ్ చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ వాహనాలు తనిఖీ చేస్తుండగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తుల ద్విచక్రవాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్నారని, వాటిని సీజ్ చేశామన్నారు. ద్విచక్రవాహనాలు నెంబర్‌లు లేకుండా నడపడం కానీ, నెంబర్‌లను తొలగించి నడపడం చట్ట రీత్యా నేరమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెగడపల్లిలో నాకా బందీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో శుక్రవారం పోలీసులు ఉన్నత అధికారుల అదేశానుసారం ఎస్ఐ సతీష్ అధ్వర్యంలో నాకా బందీ నిర్వహించారు. ఈసంద ర్భంగా వాహ నాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఆనుమానితునలను విచారించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ గ్రామాలలో అనుమానస్పద వ్యక్తులు కనిపించినచో పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సత్తయ్య, కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరిస్తాం

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలన్నీ ముఖ్యమ ంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిసెంట్ల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి, డిమాండ్ల సాధనకు కృషి చేస్తానన్నారు. పేదవాడి కడుపు నింపుతున్న వ్యక్తి కేసీఆర్ అని, అందరి సమస్యలు ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయన్నారు. సమస్యలుంటే ప్రభుత్వానికి విన్నవించాలే తప్పా ధర్నా, రాస్తారోకోలు, విధులు బంద్ చేయవద్దన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనం రూ. వెయ్యి పెంచాలని కోరితే ముఖ్యమంత్రి రూ. 3వేలకు పెంచారని గుర్తు చేశారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

**-సంజయ్‌కుమార్**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. ఎక్కడా లేని విధంగా అత్యధిక పెన్షన్‌లు, డబ్బులు ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఫీల్డ్ అసిసెంట్ల పాత్ర కీలకమని, ఫీల్డ్ అసిసెంట్లకు తప్పకుండా న్యాయం చేస్తామని అధైర్యపడవద్దన్నారు. అనంతరం ఫీల్డ్ అసిసె ంట్స్ గత 17సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 24వేల వేతనం పెంచాలని, లిస్టులో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ లావణ్యఅనీల్, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మెన్ బోయినిపల్లి చంద్రశేఖర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లతో పాటూ కోరుట్ల నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త



అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యతని, విధిగా ఓటరు కార్డు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రధాన ఆయుధమని, ఈ హక్కు ద్వారా బలమైన, నిజాయితీ గల లీడర్లను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల్లో నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగకుండా ఓటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, తహశీల్దార్ కిషన్, మున్సిపల్ డిప్యూటీ డీఈఈ అభినయ్, టీపీఓ ప్రవీణ్‌కుమార్, మేనేజర్ సిహెచ్.శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈ నెల 17న హైదరాబాద్‌లోని తుక్కుగూడలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన విజయభేరి సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ సభకు ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారని తెలిపారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, యువనేత రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలతో పాటు కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు ఇట్టి కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. విజయభేరి సభకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పాపగారి రాజుగౌడ్, మేడా భాస్కర్, గుర్రం రాజు, బోయిన లచ్చయ్య, మహ్మద్ యాదుల్లా, గుడికాడి కుమార్, మహేందర్, వంశీ, అప్సర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా మంద కొమురయ్య ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామ మత్స్యసహకార సంఘం ఎన్నికలు గురువారం జరగడంతో 9 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. శుక్రవారం నూతన కమిటిని నియమించారు. దీనికి మత్స్యసహకార సంఘం ఎన్నికల అధికారి ఎం. శ్రీనివాస్ పర్యవేక్షించగా సుల్తానాబాద్ సిఐ జగదీష్, పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ లు ప్రశాంతంగా, సజావుగా జరిగే తీరుపై బందోబస్తు చేపట్టారు. ఇందులో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఓదెల నూతన అధ్యక్షులుగా మంద కొమురయ్య, ఉపాధ్యక్షులుగా పెండెం రాములు, కార్యదర్శిగా తూడి సురేష్, డైరెక్టర్లుగా పెండెం ఓదెలు, తూడి ప్రవీణ్, పసెడ్ల స్వామి, పిట్టల రవీందర్, తూడి రాజయ్య, మంద కృష్ణమూర్తిలు ఎన్నిక అయ్యారని ఎన్నికల అధికారి ఎం. శ్రీనివాస్ అధికారికంగా తెలిపారు. వీరి నియామకం పట్ల మత్స్య సహకార సంఘం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షుడిగా బొల్లం ప్రవీణ్

ఎలిగేడు, ప్రభాత వార్త:



తెలంగాణ పిఆర్‌టియు ఎలిగేడు మండల శాఖ అధ్యక్షుడిగా లాలపల్లి ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు బొల్లం ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం పిఆర్ టియు పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నూతన శాఖను ప్రకటించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్షుడు బొల్లం ప్రవీణ్ మాట్లా డుతూ.... ఉపాధ్యాయుల సమస్యల కోసం పిఆర్‌టియు ముందుండి పోరాడుతుంది అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని పాఠశాలల్లో పిఆర్‌టియు నూతన సభ్యత్వాన్ని నమోదు చేశారు. నా పై నమ్మకంతో అధ్యక్ష పదవి నియామకం చేసిన జిల్లా బాధ్యులకు తోటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రతి బిజెపి బూత్‌లో నిర్వహించాలి

**-బిజెపి కోరుట్ల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



ఈనెల 17న తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రతి బిజెపి బూత్‌లో నిర్వహించాలని బిజెపి కోరుట్ల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో నిర్వహించిన బిజెపి కోరుట్ల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తలపెట్టబోయే బస్సు యాత్రనుకోరుట్ల నియోజకవర్గంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు యాదగిరిబాబు, సాంబారి ప్రభాకర్, జెఎన్ సునీత, సదాశివం, దొనికెల నవీన్, ముద్దం సత్యనారాయణ, రఘు, శివ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణ మాస అభిషేక మహోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జవహర్‌రోడ్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాస రుద్రాభిషేక మహోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు, అన్నపూజ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాము శర్మ, వినయ్‌శర్మ, ఆలయ అధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్, చిద్రాల వినోద్, తాటికొండ ఆంజనేయులు, భాస్కర్, శ్రీనివాస్, హరికృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యునిగా దేవయ్య నియమాకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యునిగా గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామానికి చెందిన కొమ్మని పల్లి దేవయ్యను నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ శుక్రవారం నియమాక పత్రాన్ని అందచేశారు. సీనియర్ బీజేపీ నాయకులైన దేవయ్యను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షునికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అన్నివర్గాల సంక్షేమమే కెసిఆర్ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ పురానిపేట్ హైస్కూల్‌లో పట్టణ ప్రగతి నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సౌచాలయాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో విద్యార్థులకు యూనిఫాంలు సన్న బియ్యం తెలుగు ఆంగ్లంలో పుస్తకాల ముద్రణ అందజేత,1000 పైగా రెసిడెన్షియల్ పాఠశాలు ఏర్పాటు చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 25 వేల మంది ఆడబిడ్డలకు బిడి పెన్షన్ ఇస్తున్నామని,12 లక్షల మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ఇస్తే జగిత్యాలలో 12 వేల పైన ఇవ్వడం జరిగిందని అన్నారు.మన ఊరు మన బడి ద్వారా మౌలిక సదుపాయాలు, విద్య,వసతి,భోజనం,నూతన గురుకులాలు ఏర్పాట్లు చేసినామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు పులి రమ,కుసరి అనిల్,కూతురు రాజేష్,ప్రిన్సిపల్స్ లు రాజయ్య,అనిల్,పట్టణ యూత్ అధ్యక్షులు గిరి,పట్టణ పార్టీ ఉపాధ్యాక్షులు దుమాల రాజకుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ భిక్షపతి,నాయకులు కొలగాని సత్యం, మహేంధర్‌రావు,యూత్ నాయకులు కూతురు శేఖర్,వంశీబాబు,గాదే తిరుమల్,ఆరే తిరుపతి, నితీష్,నూర్‌బాషా సంఘం అధ్యక్షులు అజీజ్,కావేటి నవీన్,పాఠశాల సిబ్బంది శేఖర్,జమున, విద్యార్థులు,పేరెంట్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ

**- ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు**

**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు రక్షణ ఉన్నదని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ జెండా ఎగురేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారు.ప్రజలకు మంచి పాలన కావాలంటే కాంగ్రెస్ గెలిస్తేనే సాధ్యం.కాంగ్రెస్ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి,విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీఠ వేసిందని,రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్కు అవకాశం కల్పించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆరోపించారు.క్రీడాకారులను బిజెపి ఎంపి వేధింపులకు గురిచేశారని ధర్నా చేసినా మోడీ ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. మహిళలకు రక్షణ కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. తెలంగాణలో మద్యం అమ్మకాలు రూ.8 వేల కోట్ల నుండి రూ.60 వేల కోట్లకు పెంచుకొని మహిళలకు కడుపు కోతకు గురిచేస్తూ, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు.మన ఉద్యోగాలు మనకు వస్తాయని,ఉద్యోగాల కోసం తెలంగాణ సాధించుకుంటే స్థానికంగా ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు విదేశాలకు బాట పడుతున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మహిళలకు రక్షణ లభిస్తుందని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్,కేంద్రంలో బిజెపి పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుందని విజయలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు శోగ్రాభీ,కొడిమ్యాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరి,పులి సునీత, తోపారపు లావణ్య,మౌనిక,సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టెట్

**-పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రభుత్వం నిర్వహించిన పరీక్ష జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా శుక్రవారం జరిగింది.జిల్లాలో ఉదయం 5,973 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 4867 మంది పరీక్ష రాశారు.1106 పరీక్షకు గైర్హాజరైనారు.అలాగే మధ్యాహ్నం 5369 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 5016 మంది పరీక్ష రాశారు.353 మంది పరీక్షకు హాజరు కాలేదు.కాగా జిల్లా కేంద్రంలోని మానస స్కూల్లోని టెట్ ఎగ్జామ్‌ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ త్వరగా చేపట్టాలి

కడెం, ప్రభాతవార్త :

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే రేఖానాయక్‌కు లబ్ధిదారులు కోరారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రేఖానాయక్‌ను ఇళ్లు లేని పేదవారు కలిసి వారి సమస్యలను విన్నవించారు. అయితే దీనిపై ఎమ్మెల్యే రేఖానాయక్ స్పందించి మాట్లాడారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో కొంత ఆలస్యం జరగడం వాస్తవమేనని, అయితే నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లలోమౌలిక సౌకర్యాలు కల్పన పూర్తి కాలేదని ఎలక్షన్‌ల తర్వాత పంపిణీ చేస్తామని తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ–తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా వృద్ధుల,దివ్యాంగుల,ట్రాన్స్‌జెండర్స్ ఆరోగ్య సంరక్షణ కోసం మొబైల్ మెడికేర్ యూనిట్ పేరిట ఉచిత వైద్య చికిత్స సంచార వాహనం ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంలో జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ప్రారంభించారు.ఈ వాహనంలో ఎసీ సౌకర్యంతో కూడిన 3 చికిత్స అందించే బెడ్‌చేర్స్ ఆక్సిజన్ కిట్,రక్తనిధి ఫ్రీజర్‌తో కూడిన ఆధునిక వైద్య సౌకర్యాలతో వాహనాన్ని రూపొందించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ,రెడ్ క్రాస్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.నరేష్,సర్పంచ్ నడెం రత్నమాల శంకర్,నాయకులు భక్కశెట్టి ఆంజనేయులు,ఆకుల రాజన్న,వెంకటేష్,తిరుపతి,రాజేంధర్, గిరీష్,అభి, అబ్దుల్లా,శ్రీనివాస్,గ్రామ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## దశాబ్దాల ఏకపక్ష దోపిడికి ముగింపు పలకండి

**-రైతు జన సమితిరాష్ట్ర అధ్యక్షులు మోహన్‌రెడ్డి**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



పండిట్ దీన్ దయాల్ స్ఫూర్తితోనే బిజెపి నడుస్తోందని చెప్పే బిజెపి పార్టీ ఆయన స్ఫూర్తికి విరుద్ధంగా వర్గీకరణపై అలసత్వాన్ని ప్రదర్శించడమెందుకని తెలంగాణ రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు కంటి మోహన్‌రెడ్డి అన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా జగిత్యాలలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు 5వ రోజుకు చేరాయి.శుక్రవారం తెలంగాణ రైతు జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కంటి మోహన్‌రెడ్డి మద్దతు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ కాలయాపన చేయకుండా సత్వరమే నిర్ణయం తీసుకోవాలని,ఎస్సీ వర్గీకరణపై బిజెపి అలసత్వాన్ని వీడాలని,29 ఏండ్ల సుదీర్ఘమైన పోరాటానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలని మోహన్‌రెడ్డి కోరారు.

## ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఎస్జీఎఫ్ వెల్గటూర్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్ 14 ఎస్జీఎఫ్ మండల స్థాయి కబడ్డీ,కోకో ,వాలీబాల్,అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి.ఈ క్రీడా ఎంపిక పోటీల్లో గొల్లపల్లి,ఎండపల్లి,మహాత్మ జ్యోతిబాపూలే,మోడల్ స్కూల్,వెల్గటూర్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈవో బత్తుల భూమయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్యలు మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో బత్తుల భూమయ్య,ఇంచార్జ్ హెచ్ఎం కొండల్‌రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య,ఫిజికల్ డైరెక్టర్లు మహేష్,అశోక్,జగన్ గంగాధర్,శేఖర్,ఉపాధ్యాయులు రాకేష్,సతీష్,స్వాతి,రేఖ,అపరంజి,వెంకన్న,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసులకు రేయిన్ కోట్స్ పంపిణీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా పోలీసులకు మంజూరు అయిన నూతన రెయిన్ కోట్స్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో పంపిణీ చేశారు. విధి నిర్వహణలో పోలీస్ వారికి ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా ఉండేందుకు హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయం నుండి తెప్పించి సిబ్బందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటస్వామి,ఆర్ఐలు జానీమియా,రామకృష్ణ, ఆర్ఎస్ఐ వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిరంకుశ ధోరణి విడనాడాలి

**-అంగన్‌వాడీల, హెల్త్ సెంటర్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చాలి**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలో తమ హక్కుల సాధన కోసం రిలేదీక్ష చేపట్టిన అంగన్‌వాడీ టీచర్ల శిబిరాన్ని, అర్బన్ హెల్త్ సెంటర్‌ల దీక్ష శిబిరాన్ని బిజెపి నాయకులు శుక్రవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుతో ఉద్యోగాలు వస్తాయని ఉద్యోగ భద్రత లబిస్తుందని రాష్ట్ర సాధన కోసం రోడు ఎక్కి ఉద్యమిస్తే రాష్ట్ర ఏర్పాటు అనంతరం సిఎం కెసిఆర్ నిరంకుశ పాలనలో ఉద్యోగులకు వేధింపులే మిగిలాయని ఆరోపించారు. ఆటపాటలతో చిన్నారులకు ప్రాథమిక విద్యను ఇస్తూ వారి భవిష్యత్‌కు తీర్చిదిద్దుతూ ఆరోగ్య సంరక్షణ కోసం నిత్యం పోషకాహారం అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లని వారి సేవలను గురి ్తంచాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తూ అన్ని సర్వేలు అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్నా వారి డిమాండ్లు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ఉద్యోగాలకు భద్రత కల్పిస్తామని, రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి మరిచారాని దుయ్యబట్టారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రభుత్వంకు సమ్మె నోటిసిచ్చిన స్పందన కరువైందన్నారు. అంగన్‌వాడీ టీచర్ల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, విఆర్వోలను ఏరకంగానైతే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిందో అలాగే వీళ్ళను కూడా పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత 40సం.ల నుండి ప్రభుత్వం వీళ్ళతో వెట్టి చాకిరి చేయించుకుంటూ పబ్బం గడుపుకుంటుందని, వీరితో బిఎల్ఒ డ్యూటీలు ప్రభుత్వం చేయిస్తూ వాడుకుంటుందని అవి ప్రభుత్వానికి మంచిది కాదని ఆడబిడ్డల ఉసురు బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిలి బిఆర్‌ఎస్ పతనం ప్రారంభమవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర ్లను భయభ్రాంతులకు గురి చేసేలా సమ్మెలో కూర్చున్న అంగన్‌వాడీ టీచర్ల సెంటర్‌ల తాళాలు పగులగొడుతూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారాని వేతనాల్లో కోత విధిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారాని తమ హక్కుల సాధన కోసం సమ్మె చేయడం ఉద్యోగుల హక్కు అని తెలిపారు. రా ష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీ టీచర్ల, అర్బన్ హెల్త్ సెంటర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైెం నాయకులు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, యాదగిరి బాబు, సాంబారి ప్రబాకర్, డాజెఎన్.సునీత వెంకట్, ఆకుల లింగారెడ్డి, గుంటుక సదాశివం, తుకారాం గౌడ్, దొనికెల నవీన్, మారంపల్లి శ్రీనివాస్, కుడుకుల రఘు, ముద్దం సత్యనారాయణ, విజయ్, బొడ్ల నరేష్, లావణ్య, సౌజన్య, విజయ్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత వాఖ్యలు అనుచితం

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత వాఖ్యలు చేసిన అనుచిత వాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరం చంద్ ఖండించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ లిక్కర్ స్కాంలో నిండా మునిగిన ఎమ్మెల్సీ కవితకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించే నైతిక స్థాయి లేదని ధ్వజమెత్తారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో మీ దోపిడికి అంతే లేకుండా పోయిందని నీవు ధరించిన రూ.25లక్షల గడియారమే అందుకు నిదర్శనమని తెలిపారు. జీవన్‌రెడ్డి తన రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడని తన 40సం.ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజలకు ఎంతో సేవ చేశారాని ఎన్నో పదవులు పొందారాని మీలాగా అక్రమాస్థులు కూడా పెట్టలేదని విమర్శించారు. అలాగే రాహుల్ గాంధీని కా ంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు మీరు మీ ఆత్మ పరిశలన చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ దేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించాలని, మహిళలకు పెద్ద పీట వేసి 33శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. దేశవ్యాప్తంగా, రాజకీయంగా, వివిధ హోదాలలో ఉన్న మహిళలందరికి చట్టసభల్లో ఆవకాశం కల్పించింది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు యామ రాజయ్య, సురభి ఆశోక్, ఎండి రైస్, బత్తుల ప్రసాద్, సంగు గంగాధర్, తోటలక్ష్మారెడ్డి, శంకర్‌రెడ్డి, గోపి, సాయిలు, తిరుపతి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ అండర్-17 బాలకల కబడ్డీ పోటీలలో గెలిచిన వెల్లుల్ల విద్యార్థినిలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లిలో నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ అండర్-17 బాలకల కబడ్డీ పోటీలలో మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలుఫైనల్స్‌లో శుక్రవారం విజయం సాధించారు. కబడ్డి ఫైనల్స్‌లో విజయం సాధించిన విద్యార్థినిలను గ్రామ సర్పంచ్ గూడూరి రజిని తిరుపతి అభినందించారు. కాగా ఈనెల 20న జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహించనున్న పోటీలలో పాల్గొననున్నట్లు పిఇటి రవి తెలిపారు.

## మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మైలారపు రాంబాబును ఆయన నివాసంలోఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేందర్, బర్తిపూర్ సర్పంచ్ సంఘం సాగర్, నాయకులు పెంట లింబాద్రి, ఆరె రమేష్‌లు శుక్రవారం కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రబాబు నాయుడు విడుదల కావాలని ప్రత్యేక పూజలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు పై అక్రమంగా బనాయించిన కేసులు తొలగిపోయి త్వరలో స్వచ్ఛతగా కడిగిన ముత్యంలా జైలు నుండి బయటకు రావాలని కోరుకుంటూ మండల కేంద్రంలోని అత యంత ప్రసిద్ది గాంచిన సోమేశ్వర కొండ మీద టిడిపి నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాదుల్ల, మాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మారుతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండలంలోని కొండగట్టుకు చెందిన కొలకాని మారుతి నియమితులయ్యారు. ఈ మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రాష్ట్రంలో అధికారంలోకి పార్టీ రావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మల్యాల మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## వైద్యాధికారికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డా.ఉదయ్ ప్రసాద్‌ను ఆరోగ్య సిబ్బంది శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయభాస్కర్, పార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్, సిహెచ్ఎన్ హెమ, ఎంపిహెచ్ఈఓ కృపాకర్, ఆల్ ఎమ్మెల్ హెచ్‌పిలు, సీనియర్ అసిస్టెంట్ విజయరాణి, ఎంపిహెచ్ఎస్ ఉష, ల్యాబ్ టెక్నిషియన్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామంలో మల్లన్న సా ్వమి ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇట్టి నిర్మాణ పనులు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి కోసం రూ.5లక్షల నిదులతో చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆసతి పెద్దరాజం, గ్రామాభివృద్ధి కమిటి చైర్మెన్ అందుగుల నాగేష్, నాయకులు సున్నం సత్యం, దెశెట్టి రాజరెడ్డి, చాట్ల రమేష్, నలిమేల రాజం, వార్డు సభ్యులు మల్లేష్, ముత్యం ప్రభాకర్, అరుణ, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో తప్పక పోటీ చేస్తా

**- మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

**శంకరపట్నం, ప్రభాత వార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక పోటీ చేస్తానని మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.... శంకరపట్నం మండలంలో తాను చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని, నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని అన్నారు. మండలంలో ప్రభుత్వ వైద్యశాఖ నాటి నుండి నేటి వరకు ఎలాంటి అభివృద్ధి చెందలేదని, ప్రభుత్వ కళాశాల నేటికి ప్రస్తుత ఎమ్మెల్యే రసమయి మంజూరు చేయలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో తాను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మరోసారి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి తన అభివృద్ధి చూపిస్తానని పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి సేవలు చేస్తే తనకు ఎలాంటి గుర్తింపు రాలేదని, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బిఆర్ఎస్ పార్టీ ఇవ్వలేదని కలత చెందారు. మీడియా సమావేశంలో ఏ పార్టీ నుండి పోటీ చేస్తారని ప్రశ్నించగా త్వరలో తను ఏ రాజకీయ పార్టీలో చేరేది ప్రకటిస్తానని తెలిపారు. తనకు మానకొండూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో



పాటు, నియోజకవర్గంలో ఆత్మబంధువులు, తనకు వివిధ రాజకీయ పార్టీలతో మిత్రులు, అభిమానులు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా అని అన్నారు. ఈ సమావేశంలో కేశవపట్నం మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య, నాయకులు దేవనూరు కిష్టయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నాయకుడు వెంగళ కొమురయ్య గౌడ్ అకాల మృతి

**రుద్రంగి, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఉద్యమానికి ఊపు తెచ్చిన రుద్రంగి ముద్దుబిడ్డ వెంగళ కొమురయ్య గౌడ్ (55) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమంలో ఎన్నో నిరసన



వినూత్న కార్యక్రమాలు, ధర్నా కార్యక్రమాలు చేసి అరెస్టులు అయినా ఎన్నో కేసులు పెట్టిన దేనికి భయపడకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర లాంటి కార్యక్రమాలు చేసి అలుపెరుగని పోరాటం చేసిన వెంగళ కొమురయ్య గౌడ్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించడంతో మండల ప్రజలు శోకసంద్రంలో మునిగి పోయారు. ఉమ్మడి చందుర్తి మండలంలో అనేక కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. టిఆర్ఎస్ పార్టీలో అణచివేతకు గురై ఎలాంటి పదవులు పొందలేదు. గుండె పోటుతో మృతి చెందిన కొమురయ్య గౌడ్ ను పరామర్శించి చేందుకు టిఆర్ఎస్ అధిష్టానం కూడా రాలేదు. రుద్రంగి జడ్పిటిసి గట్ల మీనయ్య, మండల టిఆర్ఎస్ నాయకులు గంగ మహేష్, ఆకుల గంగారం, బండారి నర్సయ్య, దెయ్యాల నారాయణ పరామర్శించి తక్షణసాయంగా 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కొమురయ్య మృతదేహం పై టిఆర్ఎస్ పార్టీకండువా కప్పి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమంలో వివిధ రకాల నిరసన తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలో కీలక భూమిని వహించి తెలంగాణ సాధన కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన గొప్ప వ్యక్తి కొమురయ్య గౌడ్ అని, చెరువులో, చెట్టుమీద, అకాశంలో, అరగుండు, పాదయాత్ర, శ్రీరాముని వేషధారణలో రుద్రంగి నుండి అసెంబ్లీ వరకు పాదయాత్ర లాంటి అనేక వినూత్న నిరసనలు వ్యక్తం చేసి రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తి కొమురయ్య మన మధ్య లేకపోవడం చాలా బాధకరమని, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. మంత్రి కేటిఆర్, వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ పరంగా వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. మాజీ జడ్పి చైర్మన్ బిజెపి నాయకురాలు తుల ఉమా, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ బిజెపి నాయకులు ఎర్రం మహేష్, నందాద వెంకటేష్, చెలకల తిరుపతి, చిలక పెంటయ్య, చందుర్తి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అంతిమయాత్ర పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఉద్యమకాలంలో కొమురయ్యతో ఉన్న అనుబంధాన్ని, వారితో కలిసి చేసిన నిరసనల కార్యక్రమాలను గుర్తు చేశారు.

# పోస్టల్ శాఖలో పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఇన్స్పెక్టర్ ఏ. మోహన్**

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం పోస్టల్ శాఖ వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ జమ్మికుంట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఏ. మోహన్ తెలిపారు. డాక్ కమ్యూనిటి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ఓదెల మండలం పొత్కపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలతో గురువారం పెద్దపల్లి పోస్టల్ సూపరింటెంట్ ఆదేశానుసారం జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ ఖాతాలు, పోస్ట్ ఆఫీస్ భీమా పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సు ను నిర్వహించారు. అదే విధంగా పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ స్వామి, మెయిల్ ఓవర్‌సీర్ విద్యాసాగర్, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పాల్గొన్నారు.

# విజ్ఞాన యాత్రలో మార్కెట్ కమిటి పాలకవర్గం

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలోని విజ్ఞాన యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కీల్ పెన్నతుర్లో ధాన్యంను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి పాలకవర్గం విజ్ఞాన యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తమిళనాడు రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కీల్ పెన్నతుర్న సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడ జరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు, రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకపు చెల్లింపులు, మార్కెట్ యార్డులో రైతులకు కల్పించబడిన సదుపాయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంటె రెడ్డి, సర్పంచ్ తర్రె ప్రభలత, పాలకవర్గం సభ్యులు గుగులోతు సుందర్ నాయక్, ఎండి. బాబా, పోతరాజు నగేష్, కొమ్ము రమేష్, కత్తి శ్రీనివాస్, నగరం శంకర్, సిరికొండ మల్లయ్య, కొండ లక్ష్మణ్, కార్యదర్శి సత్యనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# టెట్ పరీక్షలో తప్పుడు ప్రశ్న ప్రత్రం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన టెట్ ఓ పరీక్ష కేంద్రంలో తప్పుడు పరీక్ష పత్రం అందజేసిన ఇన్విజిలేటర్స్ అయోమయంలో అభ్యర్థులు . అరగంట తరువాత పరీక్ష పత్రం తప్పుడు అని ఇన్విజిలేటర్స్ తిరిగి ప్రశ్న పత్రం తీసుకోని ఇంకో పశ్న పత్రం అందజేశారు.ఓ.ఎం.ఆర్ షీట్‌ను అరగంట రాసిన వాటిని వైట్‌నర్ వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు.పరీక్ష పత్రం తప్పుడు ఇవ్వడంతో ప్రతి పక్షలు నాయకులు సెంటర్ వద్ద అధికారులను నిలదీశారు.కాంగ్రెస్ జిల్లా అది శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,బిజెపి నాయకుడు లగిశెట్టి శ్రీనివాస్,కోడం రమణ,తదితరులు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# రాజకీయా లబ్ధి కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**




రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజి ప్రారంభం చేసి అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పటు చేసిన కృతజ్ఞత సభతో టెట్ రాస్తున్న అభ్యర్థులకు ఇబ్బందులకు గురి చేయడం సిగ్గు చేటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. శుక్రవారం రగుడు బైపాస్‌లో వర్చువల్‌లో మెడికల్ కాలేజిని సిఎం కేసిఆర్ ప్రారంభించుకోవడం స్వాగతిస్తున్నమన్నారు.రాజకీయ లబ్ధి పొందడం కోసం జిల్లాలో టెట్ పరిక్ష రాస్తున్న అభ్యర్థులకు భారి ట్రాఫిక్ జామ్‌తో పరీక్ష సెంటర్ దగ్గర డిజె సౌండ్‌లు, మైకులు ఇబ్బందుల పడేల చేయడం సరికాదని అన్నారు. తెలంగాణలో ఎంతో మంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం ఎదురుచుస్తున్నారని వారి కోసం జిల్లాలో ఖాళీగా ఉప ఉన్న ఉద్యోగుల పోస్టలను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్,ఉపాధ్యక్షుడు రాకేష్, కళ్యాణ్, మనోజ్, రామ్‌చరణ్, సాయిచరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వీగిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ అవిశ్వాసం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార**



సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయ ణపై అవిశ్వాసం వీగినట్లు జిల్లా సహకర అధికారి బుద్ద నాయుడు అ న్నారు.అర్బన్ బ్యాంకు డైరె క్టర్లు చైర్మన్ గాజుల నారాయణ పై అవిశ్వాసాన్ని పెట్టారు.అవిశ్వాసం బలం కు శుక్రవారం అర్బన్‌బ్యాంకులో జిల్లా అధికారి బుద్దనాయుడు బ్యాం కులో కమిటి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లా డుతూ గాజుల నారాయణపై డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసానికి బలప్రదర్శనకు ఇద్దరు డైరెక్టర్లు రావడంతో కోరం లేని కారణంగా అవిశ్వాసం వీగినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారి రమాదేవి,చీటి ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

# ప్రగతిభవన్.. రాజకీయ అవినీతిని ప్రజల ముందు దోషిగా నిలబెడతాం

## - బిజెపి ఎన్నికల కన్వీనర్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ భవిష్యత్తు ప్రజల చేతుల్లో ఉందని, ప్రజలు రాచరిక కుటుంబపాలనలో మగ్గిపోతున్నారని, ప్రగతిభవన్ వేదికగా, రాష్ట్రాన్ని దోచుకుంటున్న రాజకీయ అవినీతి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రగతిభవన్ అవినీతి బాగోతాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెడతామని మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల కన్వీనర్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ క్యాంపు కార్యాలయంలో ఈటల రాజేందర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంపై, కుటుంబ పాలనపై ఈటల రాజేందర్ నిప్పులు చెరిగారు. బిజెపి భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ఉన్నంత కాలం కేసిఆర్ కుటుంబం తప్ప వేరే వాళ్లు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరని ఈటల అన్నారు. బిజెపిలో ఒక చాయ్‌వాలాను దేశ ప్రధానిని చేసింది, ప్రజాస్వామ్య విలువలు గల భారతీయ జనతా పార్టీ అని, ఒక దళితుడిని, ఇప్పుడు ఒక ఆదివాసి మహిళను రాష్ట్రపతిని చేసింది. బిజెపి అని ఈటల రాజేందర్ గుర్తుచేసారు. కేం ద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు చాలినంత నిధులు కేటాయిస్తుంటే, డబుల్ బెడ్‌రూం పథకంలో పేదలకు సరిపోయ్యేన్ని ఇండ్లు కట్టివ్వకపోవడం కేసిఆర్ ప్రభుత్వ చాతకాని తనమని అని ఈటల రాజేందర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2014కు ముందు తెలంగాణ రాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాలు కలిసి వచ్చి పనిచేసిన రోజున అటుకులు బుక్కి, నీళ్లు తాగి పడుకున్న పార్టీ ఈరోజు 900కోట్ల రూపాయల వైట్‌మనీ ఉన్న పార్టీగా ఎలా మారిందో కేసిఆర్ ఎలా ఎదిగాడో.. రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కేసిఆర్ ప్రభుత్వం పతనం చేసి ఓటుకు డబ్బులు ఇవ్వాలని, ఓటర్లు ధర్నా చేసే దుస్తితికి ప్రజలను తీసుకువచ్చిన ఘనత కేసిఆర్‌ది కాదా.. ? అని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మరో కొద్ది నెలల్లో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలపై ప్రభాతవార్త ఈటల రాజేందర్‌ను ప్రశ్నించగా ఆయన స్పందిస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ డబ్బులు నమ్ముకుని అడుగులు వేస్తున్నాడని, పోలీసులను కూడా పార్టీ మారాలని కౌన్సిలింగ్ ఇస్తున్నాడని ప్రగతిభవన్ వేదికగా ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రేపు 2024లో రాష్ట్రంలో ఎగిరే జెండా భారతీయ జనతా పార్టీదేనని ఈటల రాజేందర్ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉపవాసం ఉండి చదువుకున్న వారికి ఉద్యోగాలు కాకుండా, డబ్బులు ఇచ్చిన వారికే ఉద్యోగాలు అంటూ క్వశ్చన్ పేపర్లు లీక్ చేసిన దుర్మార్గపు ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో 2021 ఆక్టోబర్‌లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నిక రాష్ట్రానికే విలువలు కల్గిన ప్రజాస్వామ్య ఒకే సంకేతం ఇచ్చిందని, కేసిఆర్ డబ్బు సంచులకు, మందు సీసాలకు, నాకు రాజకీయ భిక్ష పెట్టిన నా హుజురాబాద్ ప్రజలు లొంగలేదని, ఇక ఏనాడు లొంగే ప్రసక్తేలేదని, కేసిఆర్ ప్రభుత్వంపై ప్రజాపోరాటంలో తగ్గేదేలేదని, రేపు రాష్ట్రంలో 119 శాసనసభ స్థానాలలో హుజురాబాద్ ఫలితాలే ప్రతి శాసనసభ స్థానాలలో రిపీట్ కాబోతున్నాయని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకునే నాలాంటి నాయకుడు ఎప్పుడు ప్రజల్లోనే ఉంటాడని, ఎదో పండుగల పూట, వచ్చిపోయే కొత్త భిక్షాగాళ్లలాగా బిజెపి కాదని, భారతీయ జనతా పార్టే తెలంగాణ ప్రజల నిలువ నీడని ఈటల రాజేందర్ ప్రభాతవార్తతో ఇష్టగోష్టిగా మాట్లాడారు.



# పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రజాప్రతినిధులు

## - మంథనిలో కార్పోరేట్‌స్థాయి అసుపత్రిని నిర్మించాలి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త :** మంథని నియోజకవర్గంలోని ప్రజల ప్రాణాల పట్ల ఇక్కడి ప్రజాప్రతినిధులు చెలగాటమాడుతున్నారని వారికోసం మంచి ఆసుపత్రికూడ ఏర్పాటు చేయలేకపోతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వైద్యపరికరరాల పనితీరును, సిబ్బంది పనితీరులు అడిగి తెలుసుకునా న్నరు. ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాటా్లడుతూ మంథని ప్రభుత్వ వైద్యశాలలో కనీస సౌకర్యాలు కూడ లేవని వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేవలం ఒకే వైద్యుని పర్యవేక్షణలో నడుస్తుందన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ గోదావరిఖనిలో ఉండడటంతో ఇక్కడికి వచ్చే పేషెంట్లు అనేక ఇబ్బందులు ఎదుర్కంటున్నారని ఆయన అన్నారు. మంథని ప్రాంతం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన వారు ముఖ్యమంత్రి, మంత్రి, స్పీకర్ గా పనిచేశారని ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా ఉన్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రి గురించి పట్టించుకోకపోవటం విచారకరమన్నారు. మంథని ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థలో ఉన్నను కొత్త భవనం నిర్మాణం చేయటానికి ప్రజాప్రతినిదులు ముందుకు రాక పోవటం సిగ్గుచేటన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ మంథనిలో వందపడకల సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రిని నిర్మిసా్తనని చెప్పి హామి ఇచ్చి దానిని గాలికి వదిలేశాడన్నారు. ఆసుపత్రి పై పెచ్చులు ఎప్పుడు ఊడి కిందపడుతాయో తెలియటం లేదని దీనితో పెషేంట్లు బిక్కు బిక్కు మంటు ఉంటూన్నరని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రిలో చిన్న చిన న్న వ్యాధులకు మాత్రమే చికిత స్స చేస్తున్నారని ఇక్కడ ఎమర్జన్సీ సేవలు అందుబాటులో లేవన్నారు. మంథని నియోజకవర్గంలో మల్టి స్పెషల్ ఆసుపత్రిని ప్రభుత్వం వెంటనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడి పాలకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవటానికే సమయం సరిపోతుందన్నారు. ఇక్కడికి జ్వరంతో వచ్చిన వారు రక్తకణాలు తగ్గిపోవటంతో సరైన చికిత్స అందించలేకపోతున్నారని వారిని ఇతర ఆసుపత్రులకు పంపిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంథనిలో సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, పట్టణఅధ్యక్షుడు బూడిద తిరుపతి, చిదురాల మదూకర్‌రెడ్డి, రేపాక శంకర్,బోసెల్లి మౌనిక తదితరులు



# ఒయంఆర్ షీట్‌లో వైటనర్ వాడినా అభ్యర్థులు ఆందోళన చెందవద్దు

## - జిల్లా విద్యశాఖ అధికారి రమేష్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన టెట్ పరీక్ష కేంద్రాలలో జరిగినవి. అయితే మధ్యాహ్నం జరిగిన పరీక్షలో ప్రశ్న ప్రతం ఆలస్యంగా ఇవ్వడము వలన ఎవరైతే జవాబు పత్రం ఒయంఆర్ షీట్‌లో వైటనర్ వాడివానారో వారు అందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఒయంఆర్ షీట్ వ్యాలీడ్ అవుతాయిని ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. రాష్ట్ర ఉన్నత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగినదని అని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలిపారు.

# 60వ రోజుకు చేరిన స్వీపర్ల నివరధిక సమ్మె

## - పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పార్ట్ టైం హైస్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 60వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె ప్రాంగణాన్ని శుక్రవారం సిఐటియు జిల్లా నాయకులు ఎన్.రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె చేస్తున్న స్కూల్ స్వీపర్ల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, ప్రభుత్వం స్పందించేదాకా సమ్మె ఆగదని, ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, 30 ఏళ్లుగా పని చేస్తున్న స్కూల్ స్వీపర్లకు గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.లక్ష్మయ్య, జె.రాయలింగు, స్వామి చిన్న రాజయ్య, పెద్ద రాజయ్య, ఎండి.అఫ్జల్, రాజమ్మ, అనసూయ, పి.రాజయ్య, కార్మికులు తదితరులున్నారు.



# అభివృద్ధిలో అగ్రగామిగా, సంక్షేమంలో ఆదర్శంగా నిలుస్తోన్న తెలంగాణ

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

## - అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి: ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని, ప్రభాతవార్త** అభివృద్ధిలో అగ్రగామిగా, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోందని, ఇది ముమ్మాటికి సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమయ్యిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రామగుండం నియోజక వర్గంలో శుక్రవారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చారు. కాగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. రామగుండం బి పవర్ హౌస్ గడ్డ నుంచి ఎన్టీపీస వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం ఎన్టీపీసీ లక్ష్మినర్సింహ గార్డెన్స్‌లో, గోదావరిఖని తిలక్ నగర్ విశ్వం పంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతోపాటు ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు ప్రధానంగా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సీమాంధ్రుల పాలనలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక అనతి కాలంలో సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పుడు దేశంలోనే నెంబర్‌వన్‌గా అభివృద్ధిలో తెలంగాణ నిలుస్తోందని అన్నారు. అంతే గాకుండా దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సిఎం కెసి ఆర్ సంక్షేమ పథకాలను తీసుకు వచ్చి పేదల కళ్లల్లో ఆనందం నింపారని, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. తెలంగాణకు సిఎం కెసిఆర్ సేవలు మరింత అవసరమని, ఇంత సేవ చేస్తున్న సిఎం కెసిఆర్‌ను మరోమారు గెలిపించి, హ్యాట్రిక్ కొట్టించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్‌ను ఆదర్శంగా తీసుకొని, అదే తరహాలో తాను రామగుండంలో అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నానని అన్నారు. రోజుకు 16గంటలు రామగుండం ప్రజల సేవకే పని చేస్తున్నానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. గతంలో రామగుండం అభివృద్ధికి అమడ దూరంలో ఉందని తెలిపారు. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు ప్రజలే వ్యత్యాసం వేసుకోవాలని అన్నారు. తాను చేసిన అభివృద్ధి చూసి, మరోసారి తనకు రామ గుండం ప్రజలు అవకాశంకల్పించాలని అన్నారు. కేవలం ఎన్నికలు వచ్చేప్పుడే కని పించే నాయకుల మాటలు నమ్మితే మోసం పోతారని అన్నారు. తాను నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ సేవలు అందిస్తున్నానని, ఇది ప్రజలకు కూడా తెలుసునని అన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరికలు...** శుక్రవారం గోదావరిఖనిలోని విశ్వం కమ్యూనిటీ హాల్‌లో మాజీ కార్పొరేటర్ కత్తెర మల్ల రమేష్‌తోపాటు రమేష్ నగర్ యూత్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల రమేష్, మీసాల సతీష్, రవి కిరణ్, నీలం రాజు, బండారి శ్యాం, ప్రవీణ్, కెలమల స్వరూప రాణి, తాడబోయిన శ్యామల, మాదేసి స్వప్నతోపాటు 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కాగా వారికి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ కౌశిక లత, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు రఫీ, నాయకులు మాదాసు రామ్మూర్తి, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

# మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. నేడు రైతు రుణమాఫీ సందేహాలపై అవగాహన

## - మండల వ్యవసాయ అధికారి రంజిత్‌కుమార్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల పరిధిలోని పదిహేడు గ్రామాల రైతులకోసం శనివారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీపై రైతులలో నెలకొన్న పలు సందేహాలకు అవగాహన సదస్సును ఆయా గ్రామాల క్లస్టర్ల రైతు వేధికల్లో ఉదయం 9:30 గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె రంజిత్‌కుమార్ తెలిపారు. వీరు మాట్లాడుతూ చిగురుమామిడి, ముదిమాణిక్యం, సుందరగిరి, బొమ్మనపల్లి, నవాబుపేట, ఇందుర్తి గ్రామాల్లోని రైతు వేధికల్లో ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో బాటు, బ్యాంకు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, రైతుల్లో నెలకొన్న రుణమాఫీ అంశంపై సందేహాలను నివృత్తి చేసుకోవాలని రంజిత్‌కుమార్ కోరుతున్నారు. ముఖ్యంగా రుణ లబ్దిదారులు మరణించిన సందర్భాల్లో తలెత్తే సమస్యలు, లక్ష రూపాయల రుణం ఇంకా మాఫీ కానీ రైతుల్లో అందోళన, అప్పటికే రుణం మొత్తం చెల్లించి తిరిగి రుణం తీసుకోలేని అర్హులైన రైతులకు రుణమాఫీ వచ్చుట గురించి, ఒకే కుటుంబంలో భార్య, భర్తకు రుణం ఉంటే ఇద్దరికి రుణ మాఫీ వర్తిస్తుందా వంటి సందేహాలపై పరిష్కారాల కోసం రైతులు ఎదిరి చూస్తున్నారు. రైతులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ కోరుతుంది.

# పండుగ వాతావరణాన్ని తలపించిన అల్ఫోర్స్ గణేష్ కార్నివల్

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** గణపతి పూజ చాలా విశిష్టమైనదని, శక్తివంతమైనదని తద్వారా శుభ ఫలాలను అత్యధికంగా పొందుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ వేడుకగా వేద మంత్రాల మధ్య ఏర్పాటు చేసినటువంటి మట్టి గణపతే మహా గణతి, వినాయక చవితి విశిష్టత అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో విశేష పూలతో అలంకరించినటువంటి మట్టి గణపతికి పూజా కైంకర్యాలను నిర్వహించి వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ పర్యవరణ హితంగా మెదలాలని, పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి ముందుకు సాగాలని కోరారు. ఉత్సవాల్లో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజానికి చేయుతనివ్వాటానికై, నిర్వాహకుల్లో ఉత్సహం నింపటానికై పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షింపజేశాయని, సదస్సులో భాగంగా విద్యార్థుల చేత మట్టి గణపతికి జై, మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం, మట్టి గణపతియే మహా గణపతి అని నినాదాలు



చేపించి చక్కటి అవగాహన కల్పించారు. వేడుకలకు మరింత ఉత్సాహపరిచే విధంగా 100 మంది విద్యార్థులు వివిధ దేవతామూర్తుల రూపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## విజయ భేరి సభను విజయవంతం చేద్దాం

**- కాంగ్రెస్ సీనియర్ నేత రమ్య రావు రెగులపాటి**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఈనెల 17న సోనియా గాంధీ ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయబేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెగులపాటి రమ్య రావు రూపొందించిన గోడ పత్రికను పార్టీ సేవాదళ్ జిల్లా చైర్మన్, ఉత్తర తెలంగాణ ఇంచార్జి ముస్తాక్ అహ్మద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెగులపాటి రమ్య రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రదత సోనియమ్మ ముఖ్యఅతిధిగా పాల్గొనబోతున్న విజయబేరి సభను విజయవంతం చేయాలని ప్రజలని, కార్యకర్తలను కోరారు. పార్టీలో అనుబంధ విభాగమైన అత్యంత కీలకమైన సంస్థ అయిన సేవాదళ్ జిల్లా చీఫ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. విజయబేరి సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందామని అన్నారు. ఈ సభ విజయవంతం ద్వారా రాష్ట్రంలో రాబోయేది సోనియమ్మ కలలు కంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుండెల్లో గుబులు పుట్టేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు, రాష్ట్ర నాయకులు పొన్నం మధు, నాయకులు నాగరాజు, వెంకట రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపుతులు పంపిణీ చేసిన భరోసా స్వచ్ఛంద సంస్థ

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత కొత్త జయపాల్ రెడ్డి సౌజన్యంతో మట్టి వినాయకులను తయారు చేయించి పండుగ మూడు రోజుల ముందుగానే శుక్రవారం పంపిణీ చేశారు. భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నాగరాజు తాజాగా కరీంనగర్ టవర్ సర్కిల్‌లో మట్టి గణపతి ప్రతిమలు8, పూజ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత, మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి హాజరై ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భరోసా స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపడుతున్న నాగరాజును ఆయన అభినందించారు. ఆరేళ్లుగా కాలుష్య నివారణకు మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యవరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. నాగరాజును స్ఫూర్తిగా తీసుకుని మట్టి ప్రతిమలు ఎక్కువగా పంపిణీ చేసి కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మల్యాల వేణుగోపాల్, పాత శ్రీనివాస్, వెన్నం రజితరెడ్డి, గంప అనిల్, జంజీరాల వేణుగోపాల్, కొమురవెల్లి సతీష్, వెంకన్న వసంతరావు, నటరాజ్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, గౌతం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభకు తరలిరండి

**- నాలుగున్నరేళ్ళ తరువాత బండికి కరీంనగర్ ప్రజలు గుర్తుకొచ్చిండ్రు**

**- గంగులతో లోపాయికారీ ఒప్పందం లేకపోతే ఇన్ని రోజులు ఎందుకు నోరు మెదపలేదు**

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం సాయంత్రం తుక్కుగూడలో జరిగే విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకే వేదికపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకత్వమంతా పాల్గొనే విజయభేరి సభకు కరీంనరగ్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదే సభలో ప్రకటించే 5 గ్యారంటీ హామీలను సిడబ్ల్యూసీ ప్రతినిధి సమక్షంలో సోమవారం అన్ని నియోజకవర్గాల్లో కార్డు పంపిణీ చేస్తారని, అందులో భాగంగా కరీంనగర్‌లో పంపిణీ చేస్తామని తెలియజేశారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు నాలుగున్నరేళ్ల తరువాత కరీంనగర్ ప్రజలు గుర్తుకు వచ్చారని, ఇన్ని రోజులు గంగుల కమలాకర్ అవినీతి పాలనపై ఎందుకు నోరుమెదపలేదని నరేందర్‌రెడ్డి



ప్రశ్నించారు. గంగులతో లోపాయికారి ఒప్పందం ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరిగిన, కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగినా, కూడళ్ళ సుందరీకరణలో అవినీతి జరిగిన అన్ని అభ:ఇవృద్ధి పనులలో అవినీతి రాజ్యమేలినా ఏ ఒక్క రోజు మాట్లాడలేదని కోమటిరెడ్డి ఆరోపించారు. ఎంపీగా గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేస్తానంటున్నావని నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో సయ్యద్ అఖిల్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దన్న సింగ్, లయాక్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత, ఊరడి లత, అన్నే జ్యోతి, పొరండ్ల రమేష్, జీడి రమేష్, మెతుకు కాంతయ్య, సలిమొద్దిన్, సుంకరి గణపతి, పెద్దిగారి తిరుపతి, అశ్రఫ్, వంగళ విద్యా సాగర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం యువజన అధ్యక్షుడిగా గట్టు అనిల్‌కుమార్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా గట్టు అనిల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమాజిగూడలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం జాతీయ అధ్యక్షులు జైహింద్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షులు పెంటయ్య గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. సంఘాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో యువకుడైన అనిల్ గౌడ్‌ను నియమించినట్లు చెప్పారు. తనపై నమ్మం ఉంచి ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటా అని అనిల్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సంఘ బలోపేతానికి జిల్లా మండల గ్రామీణ స్థాయి వరకు కమిటీలు వేస్తామని చెప్పారు.

# ఉద్యమకారులను కాపాడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిదే

**- కుక్క మల్లన్న ఆత్మహత్య భాదాకారం**

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుడు కుక్క మల్లన్న ఆత్మహత్యయత్నం చేసుకుని గురువారం మృతిచెందిన విషయంపై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి కరీంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని దుబ్బపల్లె గ్రామానికి చెందిన కుక్క మల్లయ్య అనే వ్యక్తి 20 సంవత్సరాలుగా హోంగార్డుగా పని చేస్తూ, ప్రత్యేక తెలంగాణ పోరాటంలో భాగంగా ఉద్యమం చేసినందుకు అప్పుడున్న ప్రభుత్వాలు తనని సస్పెండ్ చేశాయన్నారు. కానీ తెలంగాణ వచ్చినా కూడా ఉద్యమకారుడు మల్లన్నకు తిరిగి ఉద్యోగం ఇప్పించలేని అసమర్థ ప్రభుత్వం కేసీఆర్‌ది అని మండిపడ్డారు. ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందక, ఆర్థిక ఇబ్బందులతో మనోవేదనకు గురై సెప్టెంబర్ 5న పాయిజన్ తీసుకొని, ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి సెప్టెంబర్ 14న చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తక్షణం దళిత బంధు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ



సమయంలో పోరాటం చేసిన వీరాతివీరులను అందరినీ కాపాడాల్సిన బాధ్యత ఈ తెలంగాణ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ బాధాకరమైన సమయంలో పెద్దపల్లిలో మరో ఉద్యమకారుడు కూడా ఆత్మహతన్య ప్రయత్నం చేసినట్లుగా తెలిసిందన్నారు. ఇందుకేనా తెలంగాణ తెచ్చుకుంది, ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఏం చేసిందని, ఉద్యమ కారులందరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చొప్పదండి నియోజకవర్గం నాయుడు ముత్యాల విజయ్‌కుమార్, పేద్దెల్లి శేఖర్ పాల్గొన్నారు.

## పారమిత ఉపాధ్యాయుల ఘనంగా సాహో సంబరాలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** స్థానిక కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో సుమారు 600 మంది పారమిత ఉపాధ్యాయులు సాహో(కలిసి ఉండటం) అనే పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పారమిత విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారలు. పారమిత పాఠశాలల ఉపాధ్యాయులందరూ వివిధ నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, నాటికలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బోధననే కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉల్లాసవంతమైన జీవితాన్ని గడపడానికి అప్పుడప్పుడు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పారమిత ప్రతి సంవత్సరము ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టి ఉపాధ్యాయులు మానసిక ధృఢత్వాన్ని పెంపొందించుకుంటారని తెలియజేశారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్ ప్రసాద్, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేత్రదానం చేసిన శతాధిక వృద్ధురాలు పత్తెం కమలమ్మ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని గోదాంగడ్డకి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు పత్తెం రామలింగయ్య ధర్మపత్ని పత్తెం కమల్మ(101) మరణించగా ఆమె కోరిక మేరకు కుమారుడు కోల అంజిని, చిట్టంపెల్లి ప్రేమల సత్యనారాయణ, చిల్లా ప్రమీల, చివురివేట్టి నిర్మల సత్యనారాయణ, గోపు పద్మ రాజేందర్ ప్రసాద్, నేత్ర దానం గురించి ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల వారికి తెలుపగా వారు వెంటనే స్పందించి నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో పత్తెం విజయలక్ష్మి సాయిమనోహర్‌రెడ్డి, నలిమెల హేమలత, కొత్త పుష్పలత కృష్ణారెడ్డి, అయితం వినోద కృష్ణమూర్తి, బండారి విజయలక్ష్మి శ్రీనివాస్, కర్ర ప్రసన్న రాణి, రాజశేఖర్, కోల లావణ్య అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున ప్రయాణం, అదుపు తప్పితే అంతే...!!

**- ప్రధాన రహదారి కల్వర్టు వద్ద వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో లక్షలాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెబుతున్న అధికారులకు ఈ రహదారి పట్టడం లేదా అని వాహనదారులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కల్వర్టు వద్ద వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్న విషయం కనిపించకపోవడం విస్మయాన్ని కలిగిస్తుందని పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే రహదారి పై కల్వర్టు వద్ద ఇలా ఉంటే అధి కారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు మున్సిపాలిటీ, తహశీల్దార్, ఎంపిడివో, జమ్మికుంట కొత్త వ్యవసాయ మార్కెట్ కు వెళ్ళాలంటే ఈ రహదారి నుంచే వెళ్ళాల్సి ఉంటుంది. అయినప్పటికి సంబంధిత అధికారులు, రహదారిపై ఉన్న కల్వర్టు వద్ద మరమ్మత్తులు పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తుంది. జమ్మికుంట గ్రామీణ పోలీస్ స్టేషన్ నుంచి మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళే ప్రధాన రహదారిలో పాత శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సమీపంలో అకాల వర్షాలు కురిసిన సమయంలో సమీప కాలనీల వరద నీరు రహదారిపై నుంచి ప్రవహిస్తుండడంతో తక్షణ చర్యలలో భాగంగా కల్వర్టు పక్కన ప్రొక్లైన్ రహదారిపై గండి కొట్టారు. తదనంతరం గండి కొట్టిన ప్రాంతంలో మోరీలను వేసి తాత్కాలిక మరమత్తు పనులను చేపట్టారు. పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో నిత్యం ఆ రహదారి గుండి ప్రయాణించే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. రాత్రివేళలో అయితే ఆ రహదారి గుండా లారీలు ఇతర వాహనాలు ఎక్కువ సంఖ్యలో నడుస్తుడడంతో ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయి. అభివృద్ధి పనుల పేరిట లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న కల్వర్టు వద్ద రక్షణ చర్య చేపట్టాలనే ఆలోచన లేకపోవడం పట్ల పట్టణ ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మున్సిపల్ పాలకవర్గం స్పందించి సదరు కల్వర్టు వద్ద రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఏ మేరకు స్పందిస్తారు వేచి చూడాల్సిన అవసరం ఉంది.

# జమ్మికుంట ఆదిత్య హాస్పిటల్ వైద్యుల అరుదైన శస్త్రచికిత్స

**- మహిళ కడుపులో రెండు కిలోల కణితిని తొలగించిన వైద్యులు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు మహిళా కడుపులో నుండి రెండు కిలోల కణితిని తొలగించి అరుదైన శస్త్ర చికిత్స చేశారు. తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న స్థానిక మహిళా వివిధ హస్పటల్‌ని సందర్శించి కడుపులో పెద్ద కణితి ఉందని నిర్ధారించుకుని ఆపరేషన్ చేయించుకొనుటకు ఆర్థిక స్థోమత లేని పరిస్థితులలో జమ్మికుంటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హస్పటల్ నందు జనరల్ సర్జన్ డా. వి. కార్తీక్ రెడ్డిని సంప్రదించారు. దీనికి స్పందించిన డా. కార్తీక్ రెడ్డి, డా. ఆమని రెడ్డి అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా దాదాపు రెండు కిలోల బరువు గల కణితిని తొలగించారు. ఈ సందర్భంగా ఆ మహిళా కుటుంబ సభ్యులు డా. కార్తీక్ రెడ్డి డా. ఆమని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి మరెన్నో కార్పొరేట్ స్థాయి శస్త్రచికిత్సలు అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తామని ఆదిత్య మల్టీస్పెషా లిటీ హస్పటల్ వైద్యులు యాజమాన్యం హామీ ఇచ్చారు.



# ఆరోగ్య పరిశుభ్రత పై అవగాహన

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం అవసరం**

**- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కట్కూరి దేవేందర్ రెడ్డిని ఆహ్వానించి పాఠశాలలోని పిల్లలకు పరిశుభ్రత ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు నిర్వహించామని వరుణ్ రెడ్డి తెలిపారు. అనంతరం న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు విద్యతో పాటు ఆరోగ్యం పరిశుభ్రత పై ప్రముఖ డాక్టర్ దేవేందర్ రెడ్డిచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం దీని ద్వారా పిల్లలకు ఆరోగ్య విషయంలో ఎలా ఉండాలో అర్థమయ్యే రీతిలో డాక్టర్ దేవేందర్ రెడ్డి వివరించారు. మా ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.... పిల్లలు ఎక్కువగా చల్లని నీళ్ల త్రాగకూ డదని ప్రతి గంటకోకసారి చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టర్ దేవేందర్ రెడ్డిని మిలీనియం చైర్మన్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్స్ లావణ్య, శారద, పావణి, కిరణ్, శివ, కుమార్, రేణుక, మినాహాజ్, మమత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## లబ్ధిదారునికి చెక్కును అందజేసిన ఉప సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణుడైన దోమకొండ బ్రహ్మయ్యకు బిసి లక్ష ఆర్థిక సహాయం చెక్కు ప్రభుత్వం నుండి మంజూరి కాగా, శుక్రవారం గ్రామ ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి సంపత్, బొంకోరు రాజయ్య, వార్డు సభ్యులు శంకర్ రెడ్డి, మర్రి రమ్య రాజు, దాసారపు రమ్య శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, కొండాల్ రెడ్డి, శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భవన స్లాబ్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ నూతన పంచాయతీ భవన స్లాబ్ నిర్మాణ పనులను ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకల ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ ముద్దసాని బిక్షపతి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు శంకర్ రెడ్డి, దూలం సమ్మయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా మోక్షగుండం జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:


మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక చాణక్య డిగ్రీ, పిజీ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వంక కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఆయన జన్మదినంగా జరుపుకుంటారని, మైసూర్ సంస్థానానికి 1912 నుండి 1918 వరకు



ఆయన ఆ సంస్థానానికి దివాన్ గా పనిచేశాడని అన్నారు. 1955 లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారం, భారతరత్న లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ శివ, కళాశాల ప్రిన్సిపాల్ వి. వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ ఎస్. సాయికృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి నూతన గృహాన్ని నిర్మించుకోగా సర్పంచ్ ఆహ్వానం మేరకు గురువారం రాత్రి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వాదించారు.

## ఫార్మసి షాపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని స్థానిక బస్టాండ్ సమీపంలో ప్రశాంత్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఫార్మసీ షాప్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం చైర్మన్ రాజేశ్వర్‌రావును షాపు యజమాని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పర్లపల్లి రమేష్, గజ్జల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాతంగా ముగిసిన టెట్ పరీక్ష

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్లలో టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన టెట్ పరీక్షలకు 15 కేంద్రలలో ఉదయం పరీక్షకు 3378 మంది హాజరుకాగా 2768 మంది హాజరయ్యారు. 610 గైహాజారు అయ్యారు. మద్యహ్నాం పరీక్షకు 2937 మందికి 2757 అభ్యర్థులు హాజరయ్యారు. 180 మంది గైహాజరయ్యారు. ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి.

# విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు జవాబుదారిగా పని చేయాలి

**- ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ వేణుగోపాల చారి**

ముత్తారం, ప్రభాతవార్త.



విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు జవాబుదారిగా పని చేయాలని ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ వేణుగోపాల చారి సూచించారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి, మంథని మండలాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేశారు. అనంతరం ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ వేణుగోపాల చారి మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి మెరుగైన సేవలను అందించాలని సూచించారు. వినియోగదారులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని తెలిపారు. ముత్తారం మండల కేంద్రానికి సంబంధించి ఇందిరమ్మ మీటర్లు ఇచ్చి కరెంట్ లైన్ వేయడం మరిచారని, ముత్తారం మండల కేంద్రానికి చెందిన పలువురు తెలుపగా దానిపై వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వేణుగోపాల చారి ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రంలో కొన్నివార్డులలో లో వోల్టేజీ సమస్యల విపరీతంగా ఉందని కార్యక్రమం దృష్టికి తీసుకుపోగా, దానిపై కూడా ఆయన స్పందిస్తూ, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూనియర్ లైన్మెన్‌ల కొరత ఉన్నందున పనిలో కొంత జాప్యం జరుగుతుందన్న మాట వాస్తవమేనని అన్నారు. వినియోగదారులు ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా ప్రైవేట్ వారిచే పని చేయిస్తే వారికి ఏమైనా జరగరానిది జరిగితే విద్యుత్ శాఖకు సంబంధం ఉండదని స్పష్టం చేశారు. నాలుగు మండలాల ఎఈల పరిధిలో సమావేశం నిర్వహించగా, ముత్తారం ఎఈ పరిధిలో చాలా సమస్యలు వచ్చాయని సంబంధిత ఎఈపై చైర్మన్ వేణుగోపాల చారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ముత్తారంలో గతంలో ఏఈగా పని చేసిన చిన్నాల మల్లయ్య సేవలపై ఇక్కడి ప్రజలు ప్రశంసలు గుప్పించగా, మల ్లయ్యను సూ ఫ్ర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని మల్లయ్యను వేణుగోపాల చారి కొనియాడారు. మండలంలోని ప్రజలకు ఎలాంటి విద్యుత్ సంబంధిత సమస్యలున్న వాట్సప్ ద్వారా 9440811298, 833 3923840, 9491307004ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ వేణుగోపాల చారి ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌డిపిసిఎల్ టెక్నికల్ మెంబర్, జిఎం కె.తిరుమల్ రావు, ఫైనాన్స్ మెంబర్ ఆర్.చరణ్‌దాస్, ఇండిపెండెంట్ నెంబర్ ఎన్. నరేందర్, ఎస్ఈ బొంకూరి సుదర్శన్, డిఈ శివ రాములు, ఎడి విజయ్ గోపాల్ సింగ్, మంథని ఎఈ మల్లయ్య, ఎగ్లాస్పూర్ ఎఈ శ్రీనివాస్, కమాన్‌పూర్ ఏఈ రాజేంద్ర, ముత్తారం ఎఈ హనుమాన్‌దాస్‌లతోపాటు సంబంధిత విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లింగంపేటలో రెండు తలల దూడ జననం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామ నివాసి రోకండ్ల రవీందర్ రావుకు చెందిన గేదె శుక్రవారం రెండు తలల దూడకు జన్మనిచ్చింది. అయితే రెండు తలలతో జన్మించిన ఆ దూడ ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో కోరుట్ల వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ రెండు తలల దూడ మృతి చెందింది. కాగా రెండు తలల దూడ జన్మించడంతో మండలంలోని ప్రజలు అక్కడికి తండోపతండాలుగా చేరుకొని తిలకించి, ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## బిజెపిలో చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మొగిలి నరేష్ ఆధ్వర్యంలో, అదేవిధంగా ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామానికి పలువురు బిజెపి పార్టీలో చేరారు. శుక్రవారం ఓడేడు గ్రామంలో బిజెపి పార్టీలో చేరిన వారికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, మండల ఇన్‌ఛార్జి బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు పెయ్యాల కుమార్, కెక్కర్ల మహేష్, నవీన్, శర్మ, ప్రశాంత్, కోరబోయిన మల్లిక్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన బొమ్మడి మల్లేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ కరీంనగర్‌లోని చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికి మంత్రి పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లవుజ్జుల వంశీ, తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షులు విజయానంద్ తల్లి అనసూయదేవీ ఇటీవల మరణించగా, వారిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రముఖ సివిల్ ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకొని, ఆయనమార్గంలో నడవాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి



సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో శుక్రవారం ఇంజనీర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం చింతల శ్రీనివాస్ విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి, అలంకరించి, జ్యోతి ప్రజల్వన చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను జిఎం కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా నీతిమంతంగా జాతి అభివృద్ధికి మనవంతు పాత్ర నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో సేఫ్టీ జిఎం ఎస్.సాంబయ్య, ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఎస్ఓటూజిఎం రాంమోహన్, టిటిసి డిజిఎం వెంకట రమణ, అధికారులు చిలుక శ్రీనివాస్, చంద్రశేఖర్, పొనగోటి శ్రీనివాస్, బండి సత్యనారాయణ, అశోక్, డేనియల్, ఆంజనేయ ప్రసాద్, ఎన్‌వి.రావు, అశోక్ రావు, మదన్ మోహన్, నాగేశ్వర రావు, ఆంజనేయులు, టిటిసి, సివిల్, మెకానికల్, ఎక్స్‌ప్లోరేషన్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## అనాగరికతకు నాగరికత నేర్పించిన ఘనత ఇంజనీర్లది

గోదావరిఖని, ప్రభాతవార్త.



అనాగరికతకు నాగరికత నేర్పించిన ఘనత ఇంజనీర్లదని పలువురు వక్తలు అన్నారు. జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం లయన్స్ భవన్‌లో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, కాళేశ్వరం ప్రాజెక్ట్ అడిషనల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నలీని, రామగుండం మున్సిపల్ అడిషనల్ ఇంజనీర్ తేజశ్వినిలను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇక్కడి ఇంజనీర్లను సత్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు తానిపర్తి గోపాల్ రావు, కజాంపురం రాజేందర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, తిలక్ చక్రవర్తి, డి.లక్ష్మారెడ్డి, పోకల ఆంజనేయులు, లక్కం బిక్షపతి, కజాంపురం జయప్రద తదితరులున్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం సీతంపేటలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గ్రామస్తులతో కలిసి శుక్రవారం వారు ప్రజాప్రతినిధులను నిలదీశారు. కేవలం బిఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు వర్తింపజేశారని, అంతేగాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఎలా ఈ పథకానికి ఎంపిక చేశారో అర్థం కావడం లేదని అన్నారు. గ్రామంలో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక ఉన్నప్పటికీ ఇండ్లు, భవనాలు ఉన్న వారికే గృహలక్ష్మి పథకానికి వర్తింపజేయడం తగదని మండిపడ్డారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## నేడు ముత్తారంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

ముత్తారం, ప్రభాతవార్త.

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికను ముత్తారం మండల ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నేడు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో మార్చి 01, 2021 నుంచి మార్చి 31, 2023 వరకు జరిగిన పనులపై ముత్తారం మండలంలో ఈ నెల 02 నుంచి 15 వరకు సామాజిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, గ్రామాలలో గ్రామ సభలు పూర్త చేసిన తరువాత తుది నివేదికను సమర్పించేందుకు మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదికను శనివారం ఉదయం 10గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

**-అధికారుల పని తీరు ఇలా...**

ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం నిర్వహించాల్సి ఉండగా, ఎంపిడిఓ కార్యాలయం నుంచి శుక్రవారం వెలువడిన సర్క్యులర్‌లో కార్యక్రమం నిర్వహణ గురువారం రోజుగా తెలియజేస్తూ జారీ చేయడం అధికారుల పని తీరుకు అద్దం పడుతుంది. సర్క్యులర్‌లో రోజును తప్పుగా జారీ చేసిన అధికారులు మండల స్థాయిలో ఏ విధంగా పని చేస్తున్నారో ఇదే నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు.

# బ్రాహ్మణికుంట శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి

- శిఖం భూమికోసం పార్టీలకు అతీతంగా ముందుకు రావాలి
- అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి
- ఏఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణికుంట శిఖం భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని ఈ భూమి రక్షణ కోసం పార్టీలకు ఆతీతంగా అందరూ ముందుకు రావాలని ఆల్‌ఇండియా ఫార్వర్డు బ్లాక్ జిల్లా ప్రధా న కార్యదర్శి బండారి శేఖర్అన్నారు. ఈ మేరకు ఆయన మండల తహసీల్దార్ జక్కని నరేందర్‌కు ఆదారాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఈ కుంట శిఖం భూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి బ్రాహ్మణికుంట శిఖం భూమికి హద్దులు నిర్వహించాలని కోరారు. పట్టా భూమి సర్వేనెం. 301 చూపించి సర్వేనెంబర్ 300లోని బ్రాహ్మణికుంట శిఖం భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. బ్రాహ్మణికుంట శిఖం భూమిలో కొంతమంది ప్రజా ప్రతినిధులు రియల్ ఎస్టేట్‌వ్యాపారులు కలిసి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. కుంట శిఖం భూమిని రెవెన్యూ అధికారులు తక్షణమే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు. శిఖం భూమిని కాపాడేందుకు అన్ని పార్టీలను ప్రజా సంఘాలను కలుపుకుని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఎలాంటి లే అవుట్‌లు పర్మిషన్, సుడా అనుమతి లేకుండా డిటిసిపిఐ అనుమతి లేకుండా నాలా కన్వర్షన్ లేకుండా మున్సిపల్ అధికారులు వీటికి ఏకంగా నిర్మాణం



అనుమతులు ఇస్తున్నారని వీటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అక్రమ రిజిస్ట్రేషన్‌లనుతక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేయకుంటే తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డు బ్లాక్ జిల్లా నాయకులు కె. బద్రినేత తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో తెలంగాణ రాష్ట్రానికి ప్రథమ స్థానం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:

వైద్య విద్యారంగంలో మన తెలంగాణ రాష్ట్రా నిది దేశంలోనే ప్రథమ స్థానమని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలలో వైద్య కళాశాలల ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడు కళాశాలలు ఉన్న రాష్ట్రంలో జిల్లాకు ఒక కళాశాల చొప్పున 33 కళాశాలలు ఏర్పాటు కావడం హర్షనియమన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు జిల్లా కేంద్రాలలో కళాశాలల ఏర్పాటుతో వారికి సువర్ణ అవకాశం అంది నట్లేనని అన్నారు. రాష్ట్రముఖ్య మంత్రి కె. చంద్ర శేఖర్రావుకు మన మంతా రుణపడి ఉంటామని అన్నారు. ఒక్కొక్క మెడికల్ కళాశాల నుండి సంవత్స రానికి పదివేల మంది వైద్యులు వైద్య వృత్తిని



అవలంబిస్తారని అన్నారు. దీనివల్ల వైద్య సదుపాయం తెలిపారు. కార్పొరేట్ ఆసు పత్రులకుదీటుగా ప్రభుత్వ ఆసుప త్రులలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చా యని అన్నారు. నేడు మనం ఆరోగ్య తెలంగాణ లక్ష్య సాధనగా దూసుకపోతున్నామని తెలిపారు.

# డిటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభల కరపత్రం ఆవిష్కరణ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



డిటిఎఫ్ విద్య వైజ్ఞానిక మహాసభల కరపత్రాలను జెడ్‌పిహెచ్‌ఎస్ రాచపల్లిలో రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామన్ సర్వీస్‌రూల్స్ సమస్య ఒక అంతులేని కథగా మారిందని, పండితుల, పీఈటీల అప్‌గ్రేడేషన్ అటకెక్కిందని, సిపిఎస్‌ను రద్దు చేసే ఆలోచన కానరావడం లేదని, హెల్త్ కార్డులు పనికిరాకుండా పోయాయని, సప్లమెంటరీ బిల్లులు, ఇతర ఆర్థిక బిల్లులు నెలల తరబడి ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉండడం జరుగుతున్నదని, ప్రతీ నెల 1 న చెల్లించాల్సి న వేతనాలు 10 నుండి 15 వరకు కూడా చెల్లించని పరిస్థితి నెలకొందని, పీఆర్‌సీ, ఏరియర్స్‌లను చెల్లించడం లేదని, నూతన పిఆర్‌సీని వేయాల్సి ఉన్నా ప్రభుత్వం ఆఊసే ఎత్తడం లేదని, అలాగే 317 జీవో బాదితుల గోడు అరణ్యరోదనగానే మిగిలి పోయిందని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను ప్రకటించడం లేదని, మోడల్ స్కూల్లలో, కేజీబీవీలలో, రెసిడెన్షియల్ స్కూల్లలో, ఆశ్రమ పాఠశాలలో, ఐటిడీఏ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు కూడా కోకొల్లలుగా పేరుకుపోయి ఉన్నాయని, మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన వేత నాలను, పెండింగ్‌లో ఉన్న బిల్లులను సకాలంలో చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.సంపత్, ఇల్లందకుండ మండల అధ్యక్షుడు చిటికెన వేణు, జిల్లా కౌన్సిలర్ వెంకట్రాజం, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు సంపత్, సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17న హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ప్రాంగణం తుక్కుగూడలో నిర్వహించే సోనియాగాంధీ విజయభేరీ సభను విజయవంతం చేయాలని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా పిసిసి సభ్యులు భగవాన్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియాగాంధీ 5 హామీలను ఈ బహిరంగ సభలో ప్రకటించనున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాబోయే ఎన్నికలలో ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతోని వచ్చే ఎన్నికలలో బల్మూర్ వెంకట్‌ను భారీ మెజారిటీతో గెలుపించు కుంటామని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన వైకుంఠాపూర్ సర్పంచ్ చిన్నయ్య

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని వైకుంఠాపూర్ గ్రామ సర్పంచ్ చిన్నయ్య,30మంది గ్రామ యువకులు శుక్రవారం రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో గులాభీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## చొప్పదండి వార్త



# పరిపాలన సౌలభ్యం కొరకు నూతన గ్రామ పంచాయతీ

- ఎంపిపి చిలుక రవీందర్

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు నూతన గ్రామ పంచాయితీలకు గ్రామ పంచాయితి భవన నిర్మాణాలకు నిదులను మంజూరు చేసిందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయితి భవనానికి స్లాబు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని గ్రామపంచాయితీలు అభివృద్దిలో పోటిపడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, పంచాయితిరాజ్ ఎఇ విజయసారథి, నాయకులు దేవేందర్, మల్లేశ్వరరావు, రవీందర్‌రావు, ఉదారపు వేణు, సతీష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీక్రిష్ణవేణిలో హింది దీవాస్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ పాఠశాలలో హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ బాషాభివృద్దికి సంబందించిన చాట్‌లను నమూనాలను ప్రదర్శించి హింది బాషా ప్రాముఖ్యతను చాటారు. పాఠశాల హింది ఉపాధ్యాయులు బాషాయొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లింగరావు, ఇంచార్జీ మేడి శంబయ్య, ఉపాధ్యాయులు హకీం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# డి.ఇ., ఏ.ఇ. లను సన్మానించిన ప్రజా ప్రతినిధులు

గంగాధర ప్రభాతవార్త:




ఇంజనీరింగ్ డే సందర్భంగా గంగాధర మండల ప్రజా ప్రతినిధులు పంచాయితి రాజ్ డిఇ లచ్చయ్య ఎఇ రమేష్ లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు మండలానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు మడ్లపల్లి గంగాధర్, ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు అట్ల రాజిరెడ్డి, సర్పంచ్‌లు వేముల దామోదర్, కంకణాల విజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ధర్మపురి యువకుడి చొరవతో ఇబ్బందుల్లో ఉన్న
## పేద కుటుంబానికి రూ.1 లక్ష సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :

క్యాన్సర్ వ్యాధి సోకి కొద్ది రోజుల క్రితం భార్య మృతిచెందగా,ఇద్దరు పిల్లలతో కలిసి పూరి గుడిసెలో ఉంటూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ పేద కుటుంబానికి ధర్మపురికి చెందిన ఓ యువకుడికి చొరవతో సినీ హీరో విజయ్ దేవరకొండ రూ.1 లక్ష సాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల జిల్లా భీమారం మండలం రాగోజీపేట్ గ్రామానికి చెందిన కొంపెల్లి రాజశేఖర్ కూలి పనిచేస్తూ,భార్య ఇద్దరు పిల్లలతో కలిసి పూరి గుడారంలో నివాసం ఉంటున్నాడు.ఏడాది క్రితం భార్యకు క్యాన్సర్ వ్యాధి సోకడంతో కష్టాలు మరిన్ని పెరిగాయి.వైద్య ఖర్చులతో సతమతమవుతుండగా కొద్దిరోజుల క్రితం తన భార్య మరణించింది.ఇద్దరు పిల్లలతో కలిసి గుడారంలో ఉంటూ తిండి ఖర్చులకు సైతం ఇబ్బందులు పడుతున్నాడు.ఇదిలా ఉండగా సినీ హీరో విజయ్ దేవరకొండ ఇబ్బందుల్లో ఉన్న 100 మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.1 లక్ష చొప్పున రూ.1 కోటి సాయం అందిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే.ధర్మపురికి చెందిన స్తంభంకాడి ఆదర్శ్ బిటెక్ చదువుతూనే కొంతకాలం నుండి విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఇంచార్జీగా కొనసాగుతున్నాడు.కాగా రాజశేఖర్ దీనస్థితిని తెలుసుకున్న ఆదర్శ్ స్పందించి వీరికి రూ.1 లక్షసాయం చేయించాలనే ఉద్దేశంతో సదరు రాజశేఖర్ కుటుంబ దీనస్థితిని విజయ్ దేవరకొండ టీం సభ్యులకు సమాచారం ఇచ్చారు.దాంతో



తీవ్ర ఇబ్బందులు ఉన్న పేద కుటుంబానికి పరోక్షంగా సాయం అందించే అవకాశం లభించడం సంతోషంగా ఉంది.పేద కుటుంబానికి సాయం అందించాలని సినీ హీరో విజయ్ దేవరకొండ టీం సభ్యులను కోరగానే,వారు స్పందించి సాయం అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం.

వారు స్పందించి సాయం చేయడానికి ముందుకు వచ్చారు.దాంతో ఆదర్శ్ వెంటనే రాజశేఖర్‌ను హైదరాబాద్ తీసుకెళ్లగా,హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన వేదికలో విజయ్ దేవరకొండ రూ.1 లక్ష చెక్కును రాజశేఖర్‌కు అందించారు.

సాయం చేయించినందుకు
సంతోషంగా ఉంది.
స్తంభంకాడి ఆదర్శ్



# తెలంగాణలో ప్రతి ఆలయానికి పూర్వ వైభవం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలుచేసి,రూ.5 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆలయంలో నెల రోజులుగా శ్రావణమాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఇంటింటా లలిత పారాయణం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో యాదాద్రి,కొండగట్టు,వేములవాడ,ధర్మపురి ఆలయాల అభివృద్ధి నిధులు 20 కోట్లతో నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం నిమిత్తం కొండగట్టుకు నిధులు,గుట్ట రాజేశ్వర స్వామి కళ్యాణ మండపం,ఇతర పనులకు అనేక ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ పులి రమశ్రీధర్,డిఈ రాజేశ్వర్,ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్,ఉప అధ్యక్షులు కొత్త మోహన్,కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్,కోశాధికారి శ్రీనివాస్,సంయుక్త



కార్యదర్శి గుడికందుల శ్రీనివాస్,నాయకులు ఒల్లెం మల్లేశం,శరత్ రావు,భోగ అరవింద్,తోట ప్రభు,ఏనుగుల రాజు,శేఖర్,సతీష్,ఆలయ కార్యవర్గ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో సర్పంచ్ దంపతులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయితీ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ నేమూరిలత సత్యనారాయణను, ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డిలను ఇబ్రహీంపట్నం గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవ చేస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని అందరూ మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప బాధ్యత ఇచ్చిన గ్రామానికి తానెప్పుడు ఋణపడి ఉంటానని కన్నీటి పర్యంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బద్దం గోపి, రైతుల జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్ యాదవ్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాజశేఖర్, కనుక జగన్, రమేష్, శ్రీనివాస్, వంశీ, నరేష్, శ్రీకాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో చక్కటి పర్యావరణం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గ్రామాల్లో మొక్కలను సంరక్షిస్తూ పెంచడం వల్ల చక్కటి పర్యావరణం ఏర్పడుతుందని జిల్లా పంచాయితీ అధికారి దేవరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని విట్టంపేట గ్రామాన్ని డిపిఒ ఆకస్మిక సందర్శన చేశారు. ఈ సందర్భంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, గ్రామాల్లో పరిసరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిడిఓ భీమేష్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల రాజరెడ్డి, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, తదితరులున్నారు.

## 2005-2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన 2005-2006 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు కెఎంఆర్ గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని సంతోషంగా సమయాన్ని గడిపారు. అలాగే తమ తోటి స్నేహితుడు పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ మల్లాపూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కనుకసంజీవ్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ధర్మపురి,ప్రభాతవార్త :




ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ అన్నారు.మున్సిపల్ కార్యా లయం ఆధ్వర్యంలో ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాటాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్,మున్సిపల్ కౌన్సిలర్లు కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన

సారంగాపూర్,ప్రభాతవార్త :




స్వీప్ ఆక్టివిటీలో భాగంగా శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల,జూనియర్ కళాశాలలో విద్యార్థి,విద్యార్థినులకు ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహశీల్దార్ మొహమ్మద్ తఫాజుల్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యత,ఓటు నమోదు అవగాహన కల్పించారు.అనంతరం అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం జరిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు కాలేజి లెక్చరర్స్,పాఠశాల,జూనియర్ కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన ఆలాల రేవంత్, మంగళరాపు వింధ్యలు ఎంబిబిఎస్‌లో సీటు సాధించగా వారిని గ్రామ సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, గ్రామ యువత, గ్రామస్తులు శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈమేరకు సర్పంచ్ మాట్లాడుతూ మేడిపల్లి విద్యార్థులు ఇలాంటి మంచి స్థానాన్ని సాధించడం గ్రామానికే గర్వకారణమని వారికి ఎలాంటి విద్యావసరమైన అవసరం ఉన్న తన తరుపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇంకా ఉన్నత స్థానాలు సంపాదించి గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు.

# మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కృషితోనే ఉమ్మడి మానాల అభివృద్ధి

## బిఆర్ఎస్ పార్టీ మానాల ఇంచార్జీలు పెరుమాండ్లు రాజ్ గౌడ్

రుద్రంగి, ప్రభాత వార్త:

రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక కృషితోనే మానాల గ్రామంతో పాటు గిరిజన తండాల అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మానాల ఇంచార్జీలు పెరుమాండ్లు రాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవాగత్ తిరుపతి, సర్పంచులు, నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మానాల ఇంచార్జీలు పెరుమాండ్లు రాజ్ గౌడ్ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అభివృద్ధిలో వెనుకబడిన మానాల గ్రామంతో పాటు గిరిజన తండాల అభివృద్ధికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్లు, ఆసుపత్రి, పాఠశాలలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఉమ్మడి మానాల అభివృద్ధికి కృషి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి అండగా ఉండి రానున్న



రోజుల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని గ్రామ ప్రజలు హామీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు ఉమ్మడి మానాలలో ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సిఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంగిలాల్, మోహన్, నాయకులు బాధనవేణి రాజారం, నరేష్ నాయక్, గజన్ లాల్, రాందాస్, రవి, భూక్య రాజు, నాయిని రాజేశం, భూమా నాయక్, తిక్క భూమన్న, నరహరి, లక్కాకుల రమేష్, మోహన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వివరాలను పోలీస్ పోర్టల్ లో నమోదు చేయాలి

## మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్

మల్యాల, ప్రభాత వార్త:

ఈనెల 18న జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా నెలకొల్పే వినాయక ప్రతిమల మండపాల వివరాలను పోలీస్ శాఖ రూపొదించిన పోర్టల్ ద్వారా మండప నిర్వాహకులు నమోదు చేసుకోవాలని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, మల్యాల ఎస్ఐ తీగల అశోక్ కోరారు. శుక్రవారం మాట్లాడుతూ.... ఇది కేవలం వినాయక చవితి పండుగను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు వీలుగా మండపాల వివరాలు నిర్వాహకుల వివరాలను కేవలం సమాచారం నిమిత్తమే ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందుగా ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని ఇందుకోసం ఏదైనా కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా అప్లై చేసుకోవాలని అన్నారు. వినాయక ఉత్సవాలను ముగింపు నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, ఎందుకు పోలీస్ శాఖ వినాయక మండపాల రక్షణకు



ఎప్పటికప్పుడు ప్రత్యేక పోలీస్ బృందం ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి వదంతులను సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదని, ఎలాంటి సందేహాలు ఉన్న 100కు లేదా మల్యాల సిఐ సెల్ నెంబర్ 8712656818 లేదా మల్యాల ఎస్ఐ సెల్ నెంబర్ 8712656830 కు సమాచారం అందించాలని కోరారు.

# మల్యాల నుండి పెగడపల్లి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల బైపాస్ దారి నుండి పెగడపల్లి మండలం వరకు రోడ్డు విస్తరణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మంత్రి ఈశ్వర్ రోడ్డు విస్తరణ పనులను ఆరు నెలల క్రితమే ప్రారంభించగా పెగడపల్లి మండల కేంద్రం నుండి తారు రోడ్డు విస్తరణ పనులు మానాల కమాన్ వరకు పూర్తికాగా, మల్యాల నుండి శుక్రవారం రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయి. పనులను వేగవంతం చేపట్టాలని మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ జడ్పిటిసి రామ్ మోహన్ రావు సంబంధిత రోడ్లు భవనాల అధికారులతో మట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఏఈ జగదీష్ పాల్గొన్నారు.

# కెటిఆర్ బహిరంగ సభకు తరలిన నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐటి శాఖ మంత్రి కెటిఆర్ హాజరు కాగా, ఈ బహిరంగ సభకు చందుర్తి మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. బండపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్యాల గంగ నర్సయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి స్వామి ఆధ్వర్యంలో కార్యకర్తలు ద్విచక్ర వాహనాల్లో సిరిసిల్లకు తరలి వెళ్లారు. అలాగే చందుర్తి మండలంలో వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర ర్యాలీ ద్వారా సిరిసిల్లకు తరలివెళ్లారు.

# కృతజ్ఞత సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి నుండి కృతజ్ఞత సభకు ఎంపిపి, జడ్పిటిసి, సెస్ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు తరిలారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కళాశాల ప్రారంభిస్తున్నందుకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిఎం కేసీఆర్ కృతజ్ఞత సభకు రుద్రంగి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కళాశాల అందుబాటులోకి రావడం గర్వించాల్సిన విషయమని అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేయడం గొప్ప వరమని అన్నారు. సిఎం కేసీఆర్ రాష్ట్ర విద్యార్థులను అధిక సంఖ్యలో డాక్టర్లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుగులోతు మోహన్, మంగిలాల్, బిఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, కేసిరెడ్డి నర్సరెడ్డి, అంబటి గంగాధర్, చెప్యాల గణేష్, దాసరి గంగారాజం, కాదాసు లక్ష్మణ్, దయ్యాల నారాయణ, గజన్‌లాల్, అంబటి రాములు, నర్సింగ్, ప్రశాంత్, సతీష్, శ్యామ్, గణేష్, మోహన్, నరేష్, ఆకుల గంగాధర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎకలవ్య ఎరుకల సంఘం పేరుతో అవినీతికి పాల్పడితే సహించేది లేదు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని రెవెన్యూ సర్వేనంబర్ 314 ప్రభుత్వ భూమిలో మంథని నియోజకవర్గం లోని ఎకలవ్య ఎరుకల సంఘానికి 11గుంటలు 2007లో ప్రభుత్వం కేటాయించిందని దీనిని కొంత మంది వ్యక్తులు కబ్జాచేయటానికి ప్రయత్నిస్తున్నారని జల్లారం సర్పంచ్ జగన్నాధం హరీష్ ఆరోపించారు. ఈ 11గుంటల స్థలానికి నియోజకవర్గంలోని ప్రతి ఎరుకల కుటుంబం హక్కుదారులని దీనిని మంథని మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్న లింగయ్య సంఘాన్ని అడ్డం పెట్టుకుని సంఘం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి దానిని కాపాడుకోవటానికి తప్పుడు పత్రాలు సృష్టించి రెవెన్యూ రికార్డుల్లో టాంపరింగ్‌కు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. సంఘంపేరుతో అవినీతికి పాల్పడితే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షున్ని సన్మానించిన డిసిసి అధికార ప్రతినిధి

మంథని - ప్రభాతవార్త



మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులైన అయిలి ప్రసాద్‌ను శుక్రవారం పట్టణంలోని న్యాయగృహాలో డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్ సన్మానించారు. మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులైన తరువాత తొలిసారి న్యాయగృహాకు వచ్చిన సందర్బంగా ఆయన సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయటానికి అయిలి ప్రసాద్‌కు తనవంతుగా సహాకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నాగరాజు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆర్ల నాగరాజు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అవిలయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం అంబేడ్కర్‌వాది దళిత మేధావి జెబి రాజు చేతుల మీదుగా నియామాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్బంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మీద దాడులు జరుగుతున్నాయని ఇంకా కులవివక్ష కొనసాగుతున్నాయని కుల నిర్మూలన తో పాటు దళిత సమాజంలోమారు ్ప తీసుకరావటానికి కృషిచేస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా తనకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారయణ, ప్రధానకార్యదర్శి నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి మహేందర్, రాకేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఒప్పందాల వల్ల కార్మికులకు నష్టం

## టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

11వ వేజ్‌బోర్డులో జాతీయ సంఘాలు కార్మికులకు చేసిన తప్పుడు ఒప్పందాల వల్ల అలవెన్సుల 23 నెలల ఏరియర్స్ ఇప్పించకపోవడం వల్ల సగటున 60వేల నుంచి 1.30లక్షల నష్టాన్ని చేకూర్చారని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కోల్ ఇండియా లేని 2 అదనపు పిహెచ్‌డిలు, తల్లిదండ్రులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం, కార్మికులకు ఉచిత ఎసి సౌకర్యం, మ్యాచింగ్ గ్రాంట్ నియామకాలు, కోల్ ఇండియాలో ఇప్పించలేని జాతీయ సంఘాలు ఇక్కడ లాభాల వాటా పంచుతుంటే సింగరేణిలో ప్రభుత్వ జోక్యం ఎక్కువయ్యిందని తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుపుతున్నారని అన్నారు. జాతీయ సంఘాలు చేసే తప్పుడు ప్రచారాలను



తిప్పికొట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఫిట్ కార్యదర్శి మల్లికార్జున్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ రెడ్డి, ఆవుల రాములు, సిరిశెట్టి రాములు, బాబు రావు, రేండ్ల సత్తన్న, బిక్షపతి, వెంకట్రావ్, రాజయ్య, రాకేష్, కోల శ్రీకాంత్, శ్రీనివాస్, నవీన్, నాగార్జున్ తదితరులున్నారు.

# గంగపుత్రుల స్థలంలో కబ్జాకు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలి

## తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన, తహశీల్దార్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ రామగుండం గంగపుత్రులకు 1984వ సంవత్సరంలో గోదావరి ముంపు బాధితుల కింద సర్వే నెంబర్ 322లో పునరావాసం కోసం ఇళ్ల స్థలాలు కేటాయించారని, అయితే కొందరు భూ కబ్జాదారులు గంగపుత్రులు గత 30 సంవత్సరాలుగా బతుకమ్మ ఆట, దసరా పండుగ, వినాయక నవరాత్రి ఉత్సవాలు, దేవీ నవరాత్రి ఉత్సవాలు పలు వివాహాది శుభకార్యాలు జరుపుకునే స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి అన్యాక్రాంతం చేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆరోపించారు. ఈ మేరకు రామగుండం తహశీల్దార్ కార్యాలయం ముందు గంగపుత్రులతో కలిసి ఆయన శుక్రవారం ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 500 కుటుంబాల వరకు ఉపయోగపడుతున్నటువంటి ఈ స్థలాన్ని కేవలం స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ఒకరిద్దరు కబ్జా చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని, అన్యాక్రాంతం



అవుతున్న భూమిని యథావిధిగా గంగపుత్రులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 500 కుటుంబాల గంగపుత్రులతోపాటు ఫస్ట్ డివిజన్ కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్, రామగుండం నియోజక వర్గ ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ రాజేష్, యువజన విభాగం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, రామగుండం పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్, బొద్దుల శంకర్, పప్పి, గంగపుత్ర సంఘం పెద్ద మనుషులు బింగి నరేష్, మల్లయ్య, రాజయ్య, రవి కుమార్, సంపత్, గట్టయ్య, ధర్మాజీ శంకర్, రాయలింగు, చింటూ, సూర్య తదితరులున్నారు.

# సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉందని, అందుకే సింగరేణి లాభాల్లో నడుస్తుందని ఐఎఫ్‌టియు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, రీజనల్ కార్యదర్శి ఈ.రాజేందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సిఎస్‌పిలో యూనియన్ గేట్ మీటింగ్ నాయకుడు దుర్గం శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో 30వేల మందికాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, వీరి కష్టార్జితమే సింగరేణి లాభాల బాటలో నడుస్తుందంటే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉందని అన్నారు. సింగరేణిలో లాభాలు వచ్చినప్పుడు కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇవ్వడం లేదని ఇవ్వడం లేదని, 2022-23 సంవత్సరం లాభాల్లో 35శాతం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని, అదేవిధంగా హైపవర్ కమిటీ




వేతనాలు చెల్లించాలని, వీరికి ఆసుపత్రి క్వార్టర్స్ అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు డి.శంకర్, మహేందర్, రాజేందర్ తదితరులున్నారు.

# అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె

## ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బొగ్గు గని కార్మికుల 11వ వేజ్ బోర్డు ఒప్పందం వల్ల అధికారుల వేతనాలు తగ్గాయని, కార్మికుల వేతనాలు పెరిగాయని అధికారుల సంఘం వేతన ఒప్పందం రద్దు చేయాలని కోరుతూ కోర్టులో కేసు వేసిందని, అధికారుల సంఘం తీరును వ్యతిరేకిస్తూ అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో కోల్ ఇండియాలో, సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు తెలిపారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అదేవిధంగా ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తానంటే యాజమాన్యం, మిగతా కొన్ని సంఘాలతో కలిసి 22కు విడుదల చేయాలని అడ్డుకున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం ఈ నెల 22న ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి, అక్టోబర్ 28న ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనకార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు ఎల్.ప్రకాష్, కె.స్వామి, ముస్కె సమ్మయ్య, అక్బర్ అలీ, కందుకూరి రాజారత్నం, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, మద్దెల దినేష్, బుర్ర తిరుపతి, ఆఫ్రోజ్ ఖాన్, జి.ప్రభుదాస్, తాని రాజబాబు, ఆకునూరి శంకరయ్య, వొన్నాల లక్ష్మినారాయణ, సదా మల్లేష్, బండారి కనకయ్య తదితరులున్నారు.



# ధర్మపురి వార్త

## కొమురయ్య గౌడ్ మృతి బాధాకరం

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారుడు వెంగళ కొమురయ్య గౌడ్ అకాల మృతి తీరని లోటని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కొమురయ్య గౌడ్ ఉమ్మడి చందుర్తి



మండలంలోని అన్ని పార్టీల మద్దతుతో వినూత్న నిరసనలు చేపట్టి, అప్పటి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాడని, అలాంటి గొప్ప ఉద్యమ నాయకుడు మరణించడం బాధాకరమని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన కొమురయ్య గౌడ్‌ను అధికార పార్టీ ఆదుకోవడంతో కొమురయ్య గౌడ్ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. ఇప్పటికైనా కొమురయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వీరితోపాటు జడ్పి మాజీ చైర్ పర్సన్ తుల ఉమా,చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, నాయకులు ఎర్రం మహేష్, అవారి రమేష్, మాడిశెట్టి ఆనందం తదితరులు నివాళి అర్పించారు.

## విజ్ఞాన యాత్రకు తరలిన మార్కెట్ కమిటీ పాలక వర్గం

చందుర్తి, ప్రభాతవార్త.



రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలక వర్గ సభ్యులు విజ్ఞాన యాత్రకు తరలివెళ్లారు. వైస్ చైర్మన్ కంటే రెడ్డి, పాలక వర్గ సభ్యులు విజ్ఞాన యాత్రలో భాగంగా శుక్రవారం తమిళనాడు రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కకీల్ పెన్నతూర్‌ను సందర్శించి, అక్కడ జరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తుల యొక్క క్రయ విక్రయాలు, రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకపు చెల్లింపు, మార్కెట్ యార్డ్‌లో రైతులకు కల్పించబడిన వివిధ సదుపాయాలను తెలుసుకున్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోతు సుందర్, పోతరాజు నగేష్, కొమ్ము రమేష్, కత్తి శ్రీనివాస్, నగరం శంకర్, తర్రే ప్రభలత, ఎండి.బాబా, కొండ లక్ష్మణ్, సిరికొండ మల్లయ్య, మార్కెట్ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

## సింగరేణి ఓసిపి 1లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

భారత రత్న, ప్రఖ్యాత ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే వేడుకలను ఓసిపి 1 కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఓసిపి 1 ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాక్రిష్ణ ముఖ్య



అతిథిగా పాల్గొని మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆయన విశిష్టతను, కార్యదక్షతను, భారత దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సింగరేణిలో మనం చేసే ఇన్నోవేషన్స్, అడ్వాన్స్ టెక్నాలజీతో ఎంతో పురోగతి సాధించామని అన్నారు. ఇంజనీర్స్ డే సందర్భంగా ఓసిపి 1లో ఉత్తమసేవలను అందిస్తున్నందుకు గాను కాలరీ ఇంజనీర్ జివి.సత్యనారాయణను శాలువా కప్పి, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో డిజిఎంలు కాశి విశ్వేశ్వర రావు, ఉదయ భాస్కర్, ఉదయ్ హరిజన్, ఎస్ఈ జ్ఞానేశ్వర్, కాలరీ ఇంజనీర్ జివి.సత్యనారాయణ, సేఫ్టీ ఆఫీసర్ కోటయ్య, సంక్షేమాధికారి సాయిక్రిష్ణ, ఇతర మైనింగ్, ఈఅండ్ఎం అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో అద్భుతమైన రోజు

- వర్చువల్‌గా కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన సీఎం కేసీఆర్
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించుకున్న రోజు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అద్భుతమైన దినంగా సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవన్ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన 9 ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యా బోధన తరగతులను వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ బి.గోపి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ వైద్య విద్య చరిత్రలో ఈరోజు అద్భుతమైన రోజని, చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ఘట్టంగా నేటి ప్రారంభోత్సవాన్ని మంత్రి అభివర్ణించారు. గతంలో వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్ తదితర దేశాలకు వెళ్లి చదివేవారని, గతంలో 5 వైద్య కళాశాలలో ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఎంబిబిఎస్, పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్లు గణనీయంగా





పెరిగాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం 4490 సీట్లకు పెరిగాయని తెలిపారు. దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ ఎదిగిందని మంత్రి అన్నారు. వైద్య విద్యార్థులు బాగా చదవాలని, ఇబ్బందులు ఉంటే వెంటనే అధికార దృష్టికి తేవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అంతకుముందు రేకుర్తి బ్రిడ్జి వద్ద మంత్రి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రేకుర్తి బ్రిడ్జి నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు వేలాదిమంది వైద్య, జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్స్, ఆర్మీ, స్వయం సహాయక సంఘ బృందాలతో భారీ ర్యాలీ వెళ్లింది, అనంతరం వైద్య కళాశాలలో విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్, నగర మేయర్ వై.సునీల్‌రావు, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, పౌరసరఫరాల శాఖ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, వొడితల సతీష్‌బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి, సిబ్బందికి అనుమతి నిరాకరణ

**సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** సిరిసిల్ల పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, సిబ్బందికి అనుమతి నిరాకరించారు. జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు తన సిబ్బందిని తీసుకుని కళాశాలకు వెళ్లగా అక్కడి పోలీస్ అధికారులు, ప్రిన్సిపాల్ లోపలకు అనుమతించలేదు. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి జిల్లా వైద్యాధికారి తనతో పాటు సుమారు వంద మందికి పైగా సిబ్బంది, ఆశాలను తీసుకుని రావడంతో లోపలకు అనుమతించకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. జిల్లా వైద్యాధికారిని కళాశాల లోపలకు అనుమతించక పోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



# పేకాట పై పోలీస్ డేగ కన్ను

- వరుస దాడులతో బెంబేలెత్తుతున్న పేకాట రాయుళ్లు
- పేకాడితే సమాచారం ఇవ్వాలంటున్న పోలీసులు
- ఊరూర పేకాట ఆరా తీస్తున్న పోలీసులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పేకాట స్థావరాల పై పోలీసులు డేగ కన్ను పెట్టారు. పేకాట స్థావరాల పై వరుసగా దాడులు నిర్వహించడంతో పేకాట రాయుళ్ల బెంబేలెత్తున్నారు. జోరుగా సాగుతున్న పేకాటకు పోలీసులు చేతులకు సంకెళ్ల వేస్తున్నారు. ఊరూర పేకాటరాయుళ్ల వివరాలను సేకరించి, వారిని అడకుండా నివారించేందుకు చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కోనరావుపేట మండలంలో పేకాటను పూర్తిగా నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు ఎస్సై అంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నిజామాబాద్‌లో గురువారం రాత్రి పేకాట స్థావరం పై దాడులు చేసి, పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి, నగదుతో పాటు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పక్షం రోజుల క్రితం మర్రిమడ్లనేపేట గ్రామ శివారులో పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని నగదు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాన్ని అతి సమీపంలో కోనరావుపేట మండలం ఉంటుంది. దీంతో జిల్లా కేంద్రంలో ఉన్న వ్యాపారులు, నాయకులు కొందరు మండలంలోని శివారు గ్రామాలను ఎంచుకొని పేకాడుతున్నారు. గతంలో బావుసాయిపేట, మామిడిపల్లి, వట్టిమల్ల గ్రామాల్లో సైతం జోరుగా పేకాట ఆడేవారు. కొందమంతి స్థావరాలను ఏర్పాటు చేసి, పేకాట రాయుళ్ల సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికే గంజాయి సరఫరా పై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు, అదవేధంగా పేకాటకు బానిసలు కాకుండా చర్యలు తీసుకునేందుకు పూనుకున్నారు. కొన్ని గ్రామాల్లో పాత ఇళ్లు, కులసంఘాలు, కోళ్ల ఫారాలు, కల్లు మండువాలు, పశువుల కొట్టాలలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం. అయితే గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడితే వెంటన పోలీసులను సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు. ఇప్పటికే వారి వద్ద పేకాట ఆడే గ్రామాల వివరాలను ఉన్నట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితమే ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న



అంజనేయులు, దారి దోపిడి కేసును సవాలుగా తీసుకోని, దొంగలను పట్టుకొని కటకటాల వెనక్కి నెట్టి, ఉన్నతాధికారులతో పాటు మండల ప్రజల మన్ననలు పొందారు. అదే తరహాలో పేకాట కుటుంబాల్లో చిచ్చు పెట్టడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేసే ఈ వ్యసనాన్ని మండలం నుంచి తరిమి కొట్టేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇప్పటికే రెండు పేకాట స్థావరాల పై దాడి చేయడంతో పాటు, పేకాట రాయుళ్ల పై చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో పేకాట రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు పోలీసులు పకడ్బంది చర్యలకు పూనుకున్నారు.

**పేకాట రహిత మండలంగా తీర్చిదిద్దాలి.. - అంజనేయులు, కోనరావుపేట ఎస్సై**



పేకాట పూర్తిగా మండలం నుంచి తరిమి కొట్టేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే రెండు గ్రామాల్లోని స్థావరాల పై దాడులు చేశాం. మిగితా స్థావరాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. పేకాట వ్యసనం, కుటుంబాల్లో చిచ్చు పెడుతుంది. గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడిన, అనుమానితులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం. పేకాట నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఇప్పటికే అన్ని గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేశాం.

## దేశం గర్వించే సివిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

- సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్వి.సూర్యనారాయణ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** దేశం గర్వించే సివిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎల్వి.సూర్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంజనీర్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం ఎల్వి.సూర్యనారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తన క్రమశిక్షణ, నిబద్ధత, మేధస్సుతో ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారని, ఆయన సేవలు ఎక్కువగా మైసూర్ రాష్ట్రానికి అందించిన తెలుగు నాట కూడా ఎన్నో గొప్ప ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ నిర్మాణాలకు తన సహాయాన్ని అందించారని, ప్రఖ్యాత నౌకాయాన కేంద్రం విశాఖపట్టణం నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. నేటి ప్రతి యువ ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య జీవన ప్రస్థానాన్ని స్ఫూర్తిని పొంది కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తూ, కొత్త ఆవిష్కరణలను సమాజానికి అందించాలని విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, డిజిఎంలు ధనుంజయ, ఎర్రన్న, జి.రాజేంద్ర ప్రసాద్, మురళీ క్రిష్ణ, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఇఇ సివిల్ రాజు, వినయ్ సాగర్, జెఇ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్‌లో డిఎంఎఫ్‌టి నిధులు రూ.2.76 కోట్లతో నిర్మించిన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ కౌశిక లత, నాయకులు కౌశిక హరి, సలీంబేగ్, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## పకడ్బందీగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను పక్షం రోజుల పాటు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కేంద్ర జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ వీడియో సమావేశం నిర్వహించి, దూర దృశ్య మాధ్యమం ద్వారా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ప్రారంభించి, సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు పకడ్బందీగా కార్యక్రమం నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షిస్తూ, స్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిపిఓచంద్రమౌళి, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎస్‌బిఎం ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

